K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 186, పేజీలు - 09
మంగళవారం, అక్టోబర్ 03, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# బ్రాహ్మణి టీడీపీ పగ్గాలు చేబట్టేనా..?

- కీలకంగా మారనున్న నారా బ్రాహ్మణి
- తెలుగుదేశం పార్టీని నడిపించేది ఇక నందమూరి వారి అమ్మాయేనా..?
- మారుతున్న టీడీపీ రాజకీయం

(ఎన్ లక్ష్మణ్ - ఏపీ స్టేట్ బ్యూరో)

తెలుగుదేశం పార్టీ లో ఉత్కంఠకర పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్టీకి ఊహించిన విధంగా వరుస షాకులు తగులుతున్నాయా.ప్రస్తుత రాజకీయంలో నందమూరి వారి అమ్మాయికి రోల్ గా మారనుందా. చంద్రబాబురిమాండ్ విధించినప్పటి నుంచి రాజమండ్రిలో ఏం జరుగుతుంది.తెలుగుదేశం పార్టీ లో ఉత్కంఠకర పరిస్థితులు నెలకొంటున్నాయి.స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసు అనంతరం తెలుగుదేశం పార్టీ డీలా పడిపోయింది. మరోవైపు ఎన్నికలు సమీపిస్తున్నాయి. పట్టుమని ఆరు నెలల వ్యవధి కూడా లేదు. చంద్రబాబు ఎప్పుడు బయటకు వస్తారో కూడా తెలియడం లేదు. తెలుగుదేశం పార్టీకి కర్త, కర్మ, క్రియ చంద్రబాబు.

9లో

## ఇక నందమూరి వారి అమ్మాయేనా.?



తెలుగుదేశం పార్టీ లో ఉత్కంఠకర పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్టీకి ఊహించిన విధంగా వరుస షాకులు తగులుతున్నాయా.ప్రస్తుత రాజకీయంలో నందమూరి వారి అమ్మాయికి రోల్ గా మారనుందా. చంద్రబాబురిమాండ్ విధించినప్పటి నుంచి రాజమండ్రిలో ఏం జరుగుతుంది.తెలుగుదేశం పార్టీ లో ఉత్కంఠకర పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్టీకి ఊహించిన విధంగా వరుస షాకులు తగులుతున్నాయా. ప్రస్తుత రాజకీయంలో నందమూరి వారి అమ్మాయికి రోల్ గా మారనుందా.చంద్రబాబు రిమాండ్ విధించినప్పటి నుంచి రాజమండ్రిలో ఏం జరుగుతుంది? నారా లోకేష్

9లో

## దమ్ముంటే రా.. తేల్చుకుందాం

- ఎంపీ కోమటిరెడ్డికి మంత్రి కేటీఆర్ సవాల్

- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్
- జగదీశ్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్
- దమ్ముటే రా తేల్చుకుందాం అంటూ సవాల్

6లో



## 'మహా' విషాదం

- ప్రభుత్వాసుపత్రిలో ఒకేరోజు 24 మంది మృతి
- 24 మందిలో 12 మంది అప్పుడే పుట్టిన శిశువులు
- తీవ్ర రాజకీయ దుమారం రేపిన ఘటన




నాందేడ్ (ప్రశ్న న్యూస్) మహారాష్ట్రలో మహా విషాదం నెలకొంది. ప్రభుత్వాసుపత్రిలో ఒకేరోజు 24 మంది చనిపోవడం తీవ్ర సంచలనంగా మారింది. చనిపోయిన వారిలో 12 మంది అదే రోజు పుట్టిన నవజాత శిశువులు ఉండటం హృదయాలను కలిచివేస్తోంది. అయితే ఆస్పత్రిలో మందులు లేకపోవడం, సరిపడినంత మంది సిబ్బంది లేకపోవడమే ఇంతటి దుర్ఘటనకు కారణమని అధికారులు వెల్లడించారు. దీంతో ఈ ఘటన ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా

6లో

## ప్రధాని టూర్‌కి తెలంగాణ సీనియర్లు దూరం

- తమ దారి తాము చూసుకుంటారా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీజేపీలో గందరగోళం కొనసాగుతోంది. ఒకైపు కాంగ్రెస్ పుంజుకుంటుంటే మరోవైపు కమలం పార్టీలోని సీనియర్లు కొంతకాలంగా మౌనమునులుగా మారిపోయారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ యాక్టివ్ గా ఉండాల్సిన సీనియర్లు, పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు సభకు బీజేపీ ముఖ్యనేతలు, సీనియర్లంతా డుమ్మా కొట్టారు. ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎంపీలు విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహనరావు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు నేతలు శంకుస్థాపనలు, బహిరంగసభలో ఎక్కడా కనిపించలేదు. ఈ నేతల గైర్హాజరు గురించే తెలంగాణ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణ బీజేపీలో ఏదో జరుగుతోందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

### - పార్టీ మార్పు గ్యారెంటీనా.?

9 మంది మాజీ ఎంపీలతోపాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు బీజేపీ అధిష్టానంపై కొంతకాలంగా గుర్రుగా ఉన్నారు. పార్టీలో కొత్తగా చేరిన కీలక పదవులు ఇవ్వడం సీనియర్లకు ఆగ్రహం తెప్పించింది. కొద్ది రోజుల క్రితం అసంతృప్త నేతలంతా అధిష్ఠానంతో తాడోపేడో తేల్చుకోవడానికి

6లో

## సత్యమేవ జయతే దీక్ష

- ఢిల్లీ నుండి గల్లీదాకా నిరసన దీక్షలు
- గాంధేయ మార్గంలో సంఘీభావం
- అన్ని చోట్లా దీక్షలు చేసిన రి టీడీపీ శ్రేణులు

6లో



## మన పెరట్లో చైనా పాగావేయనుందా.?

6లో



## మిమ్మల్ని తెలంగాణ ప్రజలు నమ్మరు

- బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం
- మోదీ పర్యటనతో అది స్పష్టమైంది
- ఆ పార్టీలను ప్రజలు నమ్మరు
- వచ్చేది మా ప్రభుత్వమే అన్న రేవంత్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఆరెండు పార్టీలు ఒక్కటేనని వారి మధ్య చీకటి ఒప్పందం ఉందని అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ పర్యటనతో ఆ విషయం స్పష్టమైందని చెప్పారు. మోదీ సభకు కేసీఆర్ పరోక్షంగా సహకరించారని అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతిని బయటకు తీస్తామని ప్రజలకు మోదీ ఎందుకు హామీ ఇవ్వలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, లిక్కర్ స్కామ్ గురించి

6లో



## ఏపీలో రాజకీయం అంతా బీజేపీకి తెలిసే జరుగుతోందా.?

- పవన్ మాటల అర్థం అదేనా

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లో ఏం జరుగుతుందో ప్రధాని మోదీకి తెలియదా, మనం ప్రత్యేకంగా చెప్పాలా.? సమాఖ్య స్ఫూర్తిలో భాగంగానే రాష్ట్ర అంశాల్లో కేంద్రం జోక్యం చేసుకోవడం లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవనిగడ్డ బహిరంగసభలో వ్యాఖ్యానించారు. బీజేపీతో పొత్తులపై ఒక్క మాట కూడా పవన్ మాట్లాడలేదు కానీ బీజేపీది కూడా నిస్సహాయతే అని చెప్పే ప్రయత్నం చేశారు. ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతుందో బీజేపీకి తెలిసినా ఏమీ చేయలేకపోతున్నారని అంటున్నారు. పవన్ మాటలు ఇప్పుడు ఏపీ రాజకీయవర్గాల్లోనూ చర్చనీయాంశమవుతున్నాయి.

### - చంద్రబాబు అరెస్ట్ తెర వెనుక బీజేపీ ఉందని



### విమర్శలు

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వ్యవహారాలపై బీజేపీని అనుమానించే వారు ఏపీ రాజకీయాల్లో ఎక్కువగా ఉన్నారు. ఓ మాజీ ముఖ్యమంత్రిని నోటీసు లేకుండా, ఎఫ్ఆఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్

6లో

## ఉద్యోగులకు కేసీఆర్ గుడ్‌న్యూస్

- పీఆర్సీ నియామకం, 5 శాతం మధ్యంతర భృతి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు కేసీఆర్ సర్కారు శుభవార్త వినిపించింది. ఉద్యోగులకు పే స్కేల్ చెల్లింపు కోసం కొత్త పీఆర్సీని సీఎం కేసీఆర్ నియమించారు. ఈ మేరకు కమిటీ ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ ఎన్ శివశంకర్, సభ్యుడిగా రిటైర్డ్ ఐఏఎస్ బీ రామయ్యను కేసీఆర్ నియమించారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. ఆరు నెల్లలోపే ఈ కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పీఆర్సీకి బాధ్యతలు నిర్వర్తించేందుకు కావాల్సిన నిధులను, సిబ్బందిని సమకూర్చాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. అప్పటివరకు ప్రభుత్వం ఉద్యోగులకు 5 శాతం మధ్యంతర భృతి (ఐఆర్)



ను చెల్లించాలని కేసీఆర్ సర్కారు నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ నియమించాలని నిర్ణయం తీసుకున్నందుకు గానూ సీఎం కేసీఆర్‌కు టీటీఎన్జీవోస్ కేంద్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిళ్ల

6లో

## పుట్ట మధు చేపట్టిన ప్రజా ఆశీర్వాద పాద యాత్రకు మహాసభ సంపూర్ణ మద్దతు.



**మంథని( ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి జిల్లా మంథని అసెంబ్లీ నియోజక వర్గంలోని అన్నారం, దామెరకుంట, ఆరేంద, గంగారం వరకు మున్నూరుకాపు ముద్దుబిడ్డ, పుట్ట మధు నిర్వహించిన ప్రజా ఆశీర్వాద పాద యాత్రలో, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ, అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మణికొండ రమేష్ కుమార్, కొండూరు, వినోద్ కుమార్, జొన్నాడ శ్రీకాంత్, కార్యదర్శి కొంతం సురేష్ బాబు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత, మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అయిలి శ్రీనివాస్, మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మున్నూరుకాపు మాసపత్రిక కోశాధికారి బిల్లాకంటి రవికాంత్, మున్నూరుకాపు మాసపత్రిక సభ్యులు, గడేకర్ల గద్వాలసత్యనారాయణ, మహాసభ వస్తే మెట్టెల కమిటీ సభ్యులు, హజారి రామ్మోహన్ జిల్లా నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వర్, రేండ్ల అశోక్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపినారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ పుట్ట మధు కి సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ప్రజా ఆశీర్వాద పాద యాత్ర సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రోడ్లకు ఇరువైపులుగా బారులు తీరినారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టి భాజా భజంత్రీలతో, ఆటపాటలతో, నృత్యాలు చేస్తూ పుట్ట మధుకి నియోజకవర్గ ప్రజానీకం అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల గురించి ప్రజలు తెలిపారు. ఎంతో సావధానంగా ప్రజల సమస్యలు విన్న పుట్ట మధు పరిష్కారాన్ని చూపించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ అఫ్జల్ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో పినపాక ఎల్ డి ఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, టిపిసిసి సభ్యులు జేబీ శౌరీ, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు అఫ్జల్ పఠాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అఫ్జల్ ను శాలువాతో సన్మానించి , కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వార్త ప్రజలకు చేరవేస్తూ అనునిత్యం ప్రజలతో ఉంటున్న అఫ్జల్ పఠాన్ అంటే తెలియని వారు లేరని, మంచితనానికి ఆయన మారుపేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కసనబోయిన భద్రం, జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్, నరసింహారావు, కొత్తగూడెం టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం

**- బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** సమైక్యాంధ్ర సమగ్ర అభివృద్ధి సాధకులు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమండ్రి సెంట్రల్ జైల్లో తన అక్రమ అరెస్టు చర్య పై న్యాయపోరాటం చేస్తూ గాంధీ జయంతి సందర్భంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. చంద్రబాబుతో పాటు సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, సైతం న్యాయం కోసం సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. వీరి ముగ్గురి సత్యాగ్రహ దీక్షలకు మద్దతుగా నేను ఒక సమర్థుడైన పాలకూడిపట్ల అభిమానిగా, క్రమశిక్షణ గల ప్రజా నాయకుడిగా, చంద్రబాబు నాయుడుతో కలిసి నడిచిన వ్యక్తిగా హృదయపూర్వకంగా దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్నాను. ఒక క్రమశిక్షణ గల పౌరుడిగా ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను. సాధ్యమైనంత తొందరగా చంద్రబాబు నాయుడు, ఈ కేసు నుండి బయటపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## బిజెపి ప్రభుత్వం వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుంది

**- చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కొండపాక సత్య ప్రకాష్**



**మంథని (ప్రశ్న న్యూస్ )** రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్ తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ములుగు జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణలో బిజెపి అధికారంలో లేకున్నా రాష్ట్ర అభివృద్ధి కొరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వాగన్ తయారీ వరంగల్, అజం జాహి మిల్లు అభివృద్ధికి సహకరించారన్నారు. అలాగే నిజామాబాద్ లో పసుపు బోర్డు, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎఫ్సీఐ, సమ్మక్కసారక్క గిరిజన విశ్వవిద్యాలయం లాంటి చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన తెలిపారు. దేశంలోని వెనుకబడిన తరగతుల కొరకు విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టి వారి జీవితాలో వెలుగులు నింపేలా కృషి చేస్తున్నారు , రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మారుస్తుంటే బిజెపి ప్రభుత్వం తెలంగాణకు బాసటగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి పోతార వేణి క్రాంతికుమార్, మంథని నియోజకవర్గ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బొసెల్లి మౌలిక, మండల ప్రధాన కార్యదర్శి ఆరే ఓదెలు, ఉప అధ్యక్షులు రేపాక శంకర్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, బోయిని నారాయణ, షరీఫుద్దీన్, చీదురాల మధుకర్, మల్లేష్, కోరబోయిన మల్లిక్, అలవిని సమ్మయ్య, బూడిద విష్ణు, కుమారస్వామి, గొట్టం లక్ష్మి నారాయణ, పోతారవేణి రమేష్,బొల్లం పల్లి లక్షణ్, బోసెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మొదట మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ గాంధీకి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించగా అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్, గౌతమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మేడగోని రాజమౌళి గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి రమేష్, కౌన్సిలర్లు పెండ్రు రమాదేవి సురేష్ రెడ్డి, చొప్పకట్ల హనుమంతు జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, పార్టీ నాయకులు పేరవేణి లింగయ్య యాదవ్, లైసెట్టి రాజు, గోటికారి కిషన్, లైసెట్టి రాజు, పెంటరి రాజు, రావికంటి సతీష్, మంథని శ్రీనివాస్ నివాళులు అర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బిజెపి నాయకులు పోతరవేణి క్రాంతి కుమార్ ఎడ్ల సదాశివ్ ఘనంగా నివాళులర్పించారు. మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ న్యాయవాది ఇల్లెందుల కిషోర్ రేపాల ఉమాదేవి తదితరులు గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం అమెరికాల అభివృద్ధి చేసాను అంటే ఇదేనా

- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి
- చందానగర్ డివిజన్ పరిధిలో పారిశుధ్యం పడకేసింది
- రోడ్ల పై పారుతున్న మురుగునీరు రోడ్ల పైనే చెత్త కుప్పలు
- దోమల వలన విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజలు
- ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో మురుగు నీరు రోడ్ల పై పారుతుండడం,రోడ్డు పైనే చెత్తలు కుప్పలు వేయటం వారం రోజులుగా తీయకపోవడం వలన దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకొని ప్రజాప్రతినిధులు. జిహెచ్ఎంసి అధికారులు,కూత వేటు దూరంలో జిహెచ్ఎంసి కార్యాలయానికి,అటు పిజెఆర్ స్టేడియం,ఇటు వెంకటేశ్వర ఆలయానికి మధ్య దారిలోనే పరిస్థితి ఇలా ఉంటే శేరిలింగంపల్లి నియోజకవర్గం అంతటా ఇదే పరిస్థితి అని ప్రజలు అనుమానిస్తున్నారు. ప్రజలు విషజ్వరాలతో ఇబ్బంది పడుతుంటే ప్రజాప్రతినిధులు జిహెచ్ఎంసి అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోరా అని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందర్ రావు,గౌస్, శివ,గోపి, అనంత రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్బంగా స్వచ్ఛ భారత్

- పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
- ప్రజలు తమ పరిసరాల పట్ల బాధ్యతా రహితంగా వ్యవహరించాలి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గాంధీ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి కేశవ నగర్ లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చీపురు చేతబట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు విపరీతంగా వ్యాపించే అవకాశం ఉందన్నారు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి, నీటి నిల్వలు ఉంటే దోమలు ఎక్కువగా వ్యాపించడంతో పాటు డెంగ్యూ, మలేరియా వ్యాధులకు దారితీస్తుందని అన్నారు. ప్రజలు బాధ్యత తీసుకుని వారి ఇండ్లతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. చెత్తను వీధుల్లోనూ, కాలువలోనూ కాకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కిషన్ గౌలి, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, గౌలిదొడ్డి విలేజ్ అధ్యక్షులు దార్గుపల్లి అనిల్, సీనియర్ నాయకులు ములగిరి శ్రీనివాస్, రాజు, శ్రీను యాదయ్య, కేశవ నగర్ కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి రమేష్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బండి రమేష్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మ గాంధీ తెల్లదొరలను శాంతి,అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారు. ఆనాడు యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికింది. కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారు. విశ్వం మొత్తానికి మహాత్మా గాంధీ ఆదర్శంగా నిలిచారు. అలాంటి మహోన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. అయినా వాటన్నింటనీ అధిగమించి మహాత్ముడు ఓ వ్యక్తి నుండి మహాశక్తిలా మారాడు. బ్రిటీష్ పాలన మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, మురళీధర్ రావు, తెప్ప బాలరాజు, ముదిరాజ్, కృష్ణ గౌడ్, సత్యా రెడ్డి, అంజత్ అమ్ము, సత్తయ్య, ఉమేష్,దేవేందర్ రావు, పూజ, వెంకటేశ్వరరావు, వాసు, సుబ్బారెడ్డి,సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి.

- జాతిపితగా కీర్తిగాంచిన ఓ మహాత్మా అమరం నీ స్ఫూర్తి, అజరామరం నీ ఖ్యాతి.
- శాంతి సహనం ఆయుధాలుగా స్వాతంత్ర్య కాంక్ష రగిలించిన గురువు.



**మంథని (ప్రశ్నన్యూస్ )** మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, జయంతి నేడు వారి ఔన్నత్యాన్ని గుర్తుచేసుకుంటూ, ఆ మహనీయుల స్మృతికి కాంగ్రెస్ పక్షాన ఘననివాళులు.మంథని మండల కేంద్రములో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన మంథని మండల%ఢ% మంథని మునిసిపల్ కాంగ్రెస్ నాయకులు. సందర్భంగా మంథని మండల్. మున్సిపల్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు, యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత జాతిపిత మహాత్మ గాంధీ అనిసత్యాగ్రహమే ఆయుదంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాడి భారతీయులకు స్వేచ్ఛ, స్వతంత్రం అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారురానున్న రోజుల్లో మాత్మ గాంధీ ఆశయాలని ముందుకు తీసుకు వెళ్దామని కొనియాడారు కార్యక్రమంలో ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ ప్రజప్రతినీధులు అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## దేశంలో మీడియా రక్షణ చట్టం అమలు చేయాలని (ఐజేయూ) ఆధ్వర్యంలో ఆందోళన

- అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలి
- మేడ్చల్ అర్హులైనటువంటి జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని దీంతో పాటు అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలనే డిమాండ్లతో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) అధ్వర్యంలో గుండ్ల పోచంపల్లిలో జరిగినటువంటి మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం ఆందోళన కార్యక్రమాని చేపట్టారు మేడ్చల్ మండల మీడియా అధ్యక్షుడు జేకే హరినాథ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని దీనితోపాటు అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించాలని అటు విధముగానే అర్హులైన మేడ్చల్ విలేకరులకు ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) మేడ్చల్ మండల మీడియా అధ్యక్షుడు జే కే హరినాథ్ మంత్రి మల్లారెడ్డి ని కోరారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల జర్నలిస్టులు అందరూ కలిసి కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్ల రెడ్డికి వినతిపత్రం అందజేశారు

## మల్కాజిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని కలిసిన సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీన్ కుమార్ రెడ్డిని సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. కాలనీ వాసులకి ఎటువంటి శాంతిభద్రతల సమస్య తలెత్తినా తమకు వెంటనే తెలపాలని తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు శివంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో యువ జనసంఘం నాయకులు నెలకొల్పిన వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించిన కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునితాలక్ష్మారెడ్డి. స్థానిక సర్పంచ్ కన్నారం దుర్గేష్, ఉప సర్పంచ్ ములుగు నాగేశ్వర్ రావు,4 వ వార్డు సభ్యులు దుర్గం రమేష్,కొంతాన్ పల్లి సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్ గౌడ్,ఆత్మకమిటీ ఛైర్మెన్ గౌర్రె గుండ్లపల్లి వెంకట్ రెడ్డి, సర్పంచ్ లు అశోక్ రెడ్డి,పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ శ్రీశైలం యాదవ్,గంగైపల్లి సర్పంచ్ వెంకటేష్,ఉసిరికపల్లి బాబూరావు, పిఎసిఎస్ డైరెక్టర్ గూడూరు యాదా గౌడ్, మాజీ మండల ఉపాధ్యక్షులు సిలివేరు అంజనేయులు, బి వి ఆర్ ఐ టి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉసిరికపల్లి వీరేశం,కొంతాన్ పల్లి ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, గుంజరి ప్రవీణ్ కుమార్ ,బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,పాంబండ మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కమ్మరి వెంకటేష్,చెన్నాపూర్ ఉప సర్పంచ్ వెంకటేష్, మరియు నియోజకవర్గంలో ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ అధ్యక్షుడు అశోక్ గౌడ్..!!



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దివ్య రమేష్ దంపతుల పుత్రిక మౌనిక నర్సాపూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తొట్టెల కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అశోక్ గౌడ్ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో హాయిగా జీవించాలని మనసారా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వీరస్వామి గౌడ్, మహేష్ గౌడ్, రాజు గౌడ్, కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్, నర్సింలు గౌడ్, యాదగిరి గౌడ్, వినోద్, నరేష్, రాజు గౌడ్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలను అనుసరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్

- కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రజాస్వామ్యబద్ధంగా అహింస పద్ధతిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు
- ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** గాంధీ ఆశయాలను అనుసరిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వం ని మెడలు వంచి ప్రజాస్వామ్యపద్యంగా అహింస పద్ధతిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ దే అని గాంధీ జయంతి సందర్భంగా జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం రాందాస్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ రమేష్ ,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర ప్రభుత్వంలో మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ సాధించారన్నారు.మహాత్మా గాంధీకి విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు..జాతి పీత మహాత్మా గాంధీ మహోన్నత వ్యక్తి ఆయన విగ్రహావిష్కరణలో తోడ్పడిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సత్యమేవ జయతే అహింస మార్గంతో స్వాతంత్రాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ లాంటి వాళ్ళు ప్రాణ త్యాగాలు చేశారు అని పేర్కొన్నారు. ఆనాడు అయన స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టాడు కాబట్టి స్వేచ్ఛ వాయువులు పీల్చుతూ ఆనందంగా బ్రతుకుతున్నాం అని అన్నారు. గాంధీ ఆశయాలకు అనుసరిస్తూ అహింసా పద్ధతిలో ముందుకు వెళ్లలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మునిసిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బట్టిజగపతి,కౌన్సిలర్లు రాగి వనజ, జయరాజ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, రాము,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్

- అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు
- ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.





**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** పేదల సొంతింటి కల సాకారం చేసిన గొప్ప మనసున్న నేతగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలుస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గంలో మూడవ విడత డ్రాలో వచ్చిన 1819 మంది లబ్ధిదారులకు,మూడు విడతలలో కలిపి 2819 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అందులో దివ్యాంగులు- 70, ఎస్సీ-479,ఎస్టీ - 169 , ఇతరులు -2101 మొత్తం లబ్ధిదారులు- 2819 అందించారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గుల్ మోహార్ కాలనీ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మూడవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ లో భాగంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్,తహసీల్దార్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,నార్నె శ్రీనివాస రావు, మంజుల రఘునాథ్ రెడ్డి,రోజా దేవి రంగరావు,మాజీ కార్పొరేటర్ సాయి బాబాతో కలిసి ఇళ్ల పత్రాలను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఇంట్లో నిజమైన పండుగ రోజని, ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని, మా లాంటి పేదలకు దైవంతో సమానమని, ఇల్లు లేని మా లాంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అని, ఆయనకు మేము జీవతాంతం ఋణపడి ఉంటామన్నారు. ఈ రోజు చాలా సంతోషమైన రోజు అని,మంత్రి కేటీఆర్,ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లకు ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాం అని,హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని,అభివృద్ధి, సంక్షేమాన్ని,సమానంగా అమలు చేస్తున్నరన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని పద్మారావు గౌడ్ తెలియచేసారు.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన 2819 మంది లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందించడం చాలా సంతోషకరమైన విషయమని,ఆత్మ గౌరవ ప్రతీక అని,ఈ రోజు నల్లగండ్ల లో 216 మందికి హాఫీజ్ పేట్ సాయి నగర్ లో 128 మందికి అందించమన్నారు.మిగతా లబ్ధిదారులకు ఈ నెల 5 న పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఇండ్లు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలని,ఇండ్లు రాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా వస్తాయని,ఇది నిరంతర ప్రక్రియని,దశల వారిగా ఇండ్ల ను అందచేయడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కట్టించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,ఆ ఘనత మన కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పేద వారికి భారం కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాల సీఎం కెసిఆర్ మానస పుత్రిక పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం ఒకటన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణంలోని బజారు వీధిలో ఉన్న గాంధీ విగ్రహానికి బిజెపి నాయకులుపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లురొట్టెలు పంపిణీ చేశారు.అనంతరం గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూఅహింసా మార్గం ద్వారా దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ ఎంతో కృషి చేశారని ఆమహనీయుడి ఆశయాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూసహకరించాలని కోరారు.అహింసా మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన స్వరాన్ని పెంచిన భారత జాతీయ ఉద్యమ నాయకుడు మహాత్మా గాంధీ, చిన్న వయసులో హరిచంద్ర, శ్రవణ్ కుమార్ నాటకాలు అతనిపై ఎంతో ప్రభావము చూపాయి. అహిం సాయిత నిరసన సూత్రానికి అంతర్జాతీయ ఖ్యాతినీకూడా పొందాడు. మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర ఉద్యమ ప్రధాన రాజకీయ, ఆధ్యాత్మిక నాయకుడు అనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళ నేత శ్రీ బిందు మహేశ్వర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కే నరేంద్ర, ఉపాధ్యక్షులు,గుంజి శ్రీనివాసరావు, ఐసురేష్ బాబు, జీవీ నాయుడు, శ్రీధర్, బిజెపి నాయకుడు శోభన్, వినోద్, కార్తీక్, పాల్గొన్నారు.

## కురుగొండలో గడ్డివాము దగ్ధం

- దాదాపు రూ. లక్ష నష్టం



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** ఓజిలి మండలంలో కురుగొండ గ్రామంలో బట్ట రమణయ్య అనే రైతు చెందినగడ్డివామి సోమవారం దగ్ధమైంది. దాదాపు లక్ష రూపాయలు విలువచేసే గడ్డి దగ్ధంఅవడంతో రైతు కంటతడి పెట్టారు. సుమారు లక్ష రూపాయల దాకా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఓజిలి పోలీసులు,అగ్నిమాపక సిబ్బందిహుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చుట్టుపక్కలకు మంటలు వ్యాపించకుండా మంటలు ఆర్పివేశారు. రైతు కన్నీరు మున్నీరై ప్రభుత్వం మే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పేకాట స్థావరంపై ఎస్సై బ్రహ్మానాయుడు మెరుపు దాడులు

- నిందితుల వద్ద నుంచి రూ.51000 నగదు స్వాధీనం
- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు రూరల్ పరిధిలోని కుందకూరు లోని కొండ కింద గట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గూడూరు రూరల్ ఎస్సై బ్రహ్మానాయుడు తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై సోమవారం మెరుపు దాడి చేశారు.పేకాట ఆడుతున్న నలుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.51 వేల రూపాయల నగదును ఎస్ఐ బ్రహ్మానాయుడు వారి సిబ్బందితో కలిసిపట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై బ్రహ్మానాయుడు మాట్లాడుతూజూదం ఆడిన ప్రోత్సహించినవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం ఆడడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఎక్కడైనా జూదం ఆడినట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందజేయాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. రూరల్ ఎస్సై బ్రహ్మానాయుడు తెలిపారు.ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది శ్రీను విష్ణు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) జాతి పిత మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు ఆద్వర్యంలో డాక్టర్స్ కాలనీ లో రోడ్ నంబర్ 1 లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి జాతికి గాంధీజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జనార్ధనరెడ్డి, నరేష్, కృష్ణ, సత్యనారయణ, ప్రకాష్ , మహిళా మండలి అధ్యక్షురాలు మమత, కోశాధికారి నిత్య, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి



గడ్డిఅన్నారం (ప్రశ్న న్యూస్) జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ భారాస పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ లో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు జక్కల శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్, రవిందర్ రెడ్డి, కృష్ణ,యదా శంకర్, ప్రదీప్ గౌడ్, విక్కీ గౌడ్, శ్రీనివాస్ రాజు, టాగోర్,ఎల్లయ్య, ఉదయ్, తిరుపతి, నర్సింహా, మల్లిక, విజయలక్ష్మి, పరమేశ్వరి, వాని, అరుంధతి, ఉష, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుకు ఆరోగ్యం సహకరించకపోయినా. ప్రజల సమస్యల కోసమే పాదయాత్ర



**మంథని( ప్రశ్న న్యూస్ )** నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాదపాదయాత్ర చేపట్టిన బీఆర్ఎస్పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఆరోగ్యం సహకరించక పోయినా ప్రజాశ్రేయస్సు కోసం యాత్రను ముందుకు తీసుకెళ్తున్నారు. గత సోమవారం ముత్తారం మండల కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభించగా మల్హర్, కాటారం, మహాముత్తరం, మహదేవ్‌పూర్ మండలాల మీదుగా మంథని వరకు సాగింది. అయితే తూర్పు అటవీప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టడం, వాతావరణంలోమార్పులు వచ్చి వర్షాలు కురియడంతో కొంత అస్వస్థతకు గురయ్యారు. స్వల్ప అస్వస్థతకు గురైనా వైద్య సేవలు పొందుతూ తనపాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఆదివారం కాళేశ్వరం నుంచి మంథని మండలం అడవిసోమన్‌పల్లికి చేరుకున్న జెడ్పీచైర్మెన్ పుట్ట మధూకర్‌కు వైద్యులు పరీక్షించి వైద్య సేవలు అందించారు. కొంత ఉపశమనం లభించడంతో తిరిగి సోమవారం మంథని మండలంలోని 15గ్రామాల్లో ఏకదాటిగా తనయాత్రను సాగించారు. ఆరోగ్యంసహకరించకపోయినా నమ్ముకున్న వారికి అన్యాయం జరుగవద్దనే ఆలోచనతోనే పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంథని ఎమ్మెల్యే



మంథని( ప్రశ్న న్యూస్) మంథని ప్రభుత్వ కాలేజీ మైదానంలో 10 లక్షలు ఏసీడిపి నుండి మంజూరు చేసి సోమవారం ఉదయం వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఏఐసిసి కార్యదర్శి ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వాకింగ్ ట్రాక్ వల్ల ఉదయం. సాయంత్రం. నడిచేవారు ఆరోగ్యంగా ఉండగలుగుతారని డాక్టర్లు చెప్తున్నారు దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్. మంథని మాజీ సర్పంచి వడ్నాల శ్రీనివాస్ కౌన్సిలర్ పెండ్లి రమాదేవి. చొప్పకట్ల హనుమంతు సురేందర్ రెడ్డి గోటికారి కిషన్ జి.బండారి ప్రసాద్ రామ్ రాజశేఖర్ పోలు శివ. ఎల్లంకి వంశీ సింగిల్ విండో డైరెక్టర్ సతీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో చైర్ పర్సన్, సెక్రటరీ



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో చైర్ పర్సన్ రాగిరి హారిక మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే హారిక మాట్లాడుతూ తెల్లదొరల పరిపాలనకు సమాధి కట్టి,దేశ స్వతంత్రం పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన (మోహన్ దాస్ కరంచంద్) మహాత్మాగాంధీ ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.యార్డు కార్యదర్శి మాట్లాడుతూ మహానుభావులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధేయ తత్వాన్ని స్మరించుకుంటూ, మనందరంసత్యం, అహింస, మానవత్వంమార్గాన్ని అనుసరించాలని సిబ్బందితో వాగ్దానం చేయించారు.అలాగే గతం మనకు వద్దు వర్తమానం భవిష్యత్తు మనకి ముద్దు.ఆసియాలోనే అతిపెద్ద నెంబర్ వన్ మార్కెట్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో చెత్తాచెదారం లేకుండా ఎటు చూసినా అహ్లాదకరమైనాపచ్చని చెట్లు కన్పించేలా కృషి చేయాలని, అలాగే భవిష్యత్తులో మరిన్ని చెట్టు నాటి మార్కెట్ రూపురేఖలు మార్చాలని ఉన్నత శ్రేణి అధికారి ఎం.వెంకన్న కోరారు.విధి నిర్వహణలో ఉన్న అధికారులు, సిబ్బంది వృత్తి ధర్మాన్ని అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్ పర్సన్ రాగిరి హారిక, వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, మార్కెట్ గ్రేడ్ వన్ అధికారి ఎం.వెంకన్న, గ్రేడ్ 2 సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ కాజా, సూపర్వేజర్ జాంగీర్, అసిస్టెంట్ సూపర్వేజర్ఎం.బలరాం,డిఈఓ శ్రీనివాస్, మధు, ఫిలిప్స్,పాలకసభ్యులు డిసి ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ,గౌతం జైన్,యార్డు సెక్యూరిటీ తదితరులు పాల్గొన్నారు.

# కారాగారంలో గాంధీ జయంతి




జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల సబ్ జైల్లో గాంధీ జయంతి ఉత్సవాలు, ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ నారాయణ మాట్లాడుతూ శాంతి అహింసా మార్గాల ద్వారానే ఖైదీలలో పరివర్తన వస్తుందని, క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాలని పేర్కొనడం జరిగింది. జైలు సూపర్డెంట్ మోగిలేష్ మాట్లాడుతూ జైల్లో ఉన్న సంక్షేమాలను వివరిస్తూ ఖైదీలలో మానేసిక పరివర్తన మార్పుల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వీస్, బార్ కౌన్సిల్ అధ్యక్ష, కార్యదర్శులు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు

# తాహాసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి



**రాయికల్(ప్రశ్న న్యూస్)** రాయికల్ పట్టణంలోని తాహాసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుం ఆధ్వర్యంలో గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రా పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గాంధీజీ నీ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంతయ్య డిప్యూటీ తాహాసిల్దార్ సుమన్ ఆర్ ఐ కాంతయ్య, అభిలాష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అహింస తోనే స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీ

**– జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ, గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు,యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన%శీ% ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రభాకర రావు, అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు వెంకటస్వామి,సురేష్, రంగారెడ్డి, ఎస్ బి, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు, ఆర్ ఐ జానీ మియా,రామకృష్ణ, వేణు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వాయు శక్తి నగర్ రోడ్ నంబర్ 2లో సమస్యలు పట్టించుకోని కౌన్సిలర్

**– ప్రేమ్ కిషోర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రు. 2 లక్షలతో సొంత నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభం**



**దమ్మాయిగూడ(ప్రశ్న న్యూస్)** దమ్మాయిగూడ మున్సిపల్ లోని 8వ వార్డ్ వాయు శక్తి నగర్ , రోడ్ నెంబర్ 2 లో ప్రేమ్ కిషోర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రు. 2 లక్షల రూపాయల సొంత నిధులతో సోమవారం డ్రైనేజీ పనులను ఫౌండేషన్ చైర్మన్ కుడికాల ప్రేమ్ కిషోర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ వాయు శక్తి నగర్ లో డ్రైనేజీ రోడ్డు సమస్యలు పరిష్కరించడంలో స్థానిక కౌన్సిలర్, అధికారులు విఫలం చెందారన్నారు. సమస్యలు ఉన్నాయని ఎన్నిసార్లు విన్నవించినా కౌన్సిలర్ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నాయకులు ఉంటున్న కాలనీలలో మాత్రం పనులు చేస్తూ, వాయు శక్తి నగర్ రోడ్ నెంబర్ 2 లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల అప్పుడే ఓట్ల కోసమే ఈ ప్రాంత వాసులు గుర్తుకు వస్తారని, కౌన్సిలర్ గా గెలిచి నాలుగు సంవత్సరాలు గడిచిన ఈ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేయడం లేదో తెలపాలని ప్రశ్నించారు. వాయు శక్తి నగర్ లో కొలువుదిరిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిత్యం ఎంతో మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారని, ఆ వీధిలో డ్రైనేజ్ వ్యవస్థ లేక మురికి గుంతలుగా తయారవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ కాలనీ అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అధికారులది కాదా అని మండిపడ్డారు. సొంత నిధులతో డ్రైనేజ్ పైప్ లైన్లు వేయిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ ప్రేమ్ కిషోర్ ను కాలనీ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

**– ఏపీయుడబ్ల్యూజే నియోజకవర్గ కన్వీనర్ షేక్. జమాలుల్లా**

**– మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నిరసన, వినతిపత్రం సమర్పణ**




**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్. గూడూరు నియోజకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అక్టోబర్ 2 న సోమవారం గాంధీ జయంతిని దేశవ్యాప్తంగా "సేవ్ జర్నలిజం డే" ను పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిర్ణయంతో అక్టోబర్ 2న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో పేరుకుపోయిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించాలని కౌరుతూ.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. 2. వర్కింగ్.ఇతరజర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.3. ప్రమాదబీమా పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలి .4. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకు వస్తానని ముఖ్యమంత్రి యూనియన్ కు ఇచ్చిన హామీ మేరకు వెంటనే అమలు చేయాలి.5. కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం జీఓ అమలు చేయాలి.6. జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా కఠిన చట్టాలు రూపొందించి అమలుచేయాలి జర్నలిస్టులపై అక్రమకేసులను ఉపసంహరించుకోవాలి. 7. దేశంలో మీడియా రంగంలో ఇటీవల చోటుచేసుకున్న పెట్టుబడుల , యాజమాన్యాల మార్పులు , మీడియాపై పెరిగిన ఆధిపత్య కేంద్రీకరణ , ఉద్యోగాలకోత , పని పరిస్థితులలో మార్పులు , తగ్గిపోతున్న సంపాదక స్వేచ్ఛ , వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టంరద్దు, వేజ్ బోర్డురద్దు , ప్రమాదకరంగా తయారైన వృత్తి, పెరుగుతున్నదాడులు , వంటి అంశాలు ఆందోళనకర అంశాలకు శాస్వత పరిష్కారం చూపాలి. 8. మీడియాలోనిస్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి 9. జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టం చేయాలి .9. గతఏడాది కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించాలి. 10. జర్నలిస్టులకు రైల్వేలో గతంలో ఉన్న ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలి.ఈ చేయాలని డిమాండ్ చేశారు.కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం జీఓ అమలు చేయాలన్నారు.జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా కఠిన చట్టాలు రూపొందించి అమలు చేయాలి అని కోరారు.జర్నలిస్టులపై అక్రమకేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చిరువెళ్ల సునీల్ కుమార్, శ్రీపతి రమేష్ బాబులు మాట్లాడుతూ.జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకు వస్తానని ముఖ్యమంత్రి యూనియన్ కు ఇచ్చిన హామీ మేరకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం జీఓ అమలు చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా కఠిన చట్టాలు రూపొందించి అమలుచేయాలి జర్నలిస్టులపై అక్రమకేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక పత్రికల ప్రతినిధి ఉడతా శరత్ యాదవ్ మాట్లాడుతూదేశంలో మీడియా రంగంలో ఇటీవల చోటుచేసుకున్న పెట్టుబడుల , యాజమాన్యాల మార్పులు , మీడియాపై పెరిగిన ఆధిపత్య కేంద్రీకరణ , ఉద్యోగాలకోత , పని పరిస్థితులలో మార్పులు , తగ్గిపోతున్న సంపాదక స్వేచ్ఛ , వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టంరద్దు, వేజ్ బోర్డురద్దు , ప్రమాదకరంగా తయారైన వృత్తి, పెరుగుతున్నదాడులు , వంటి అంశాలు ఆందోళనకర అంశాలకు శాస్వత పరిష్కారం చూపాలన్నారు.మీడియాలోనిస్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పేటేటి గిరీష్ కుమార్,యాక్ట్ శ్రీను,ఖాదర్, సుధాకర్ రావు,సురేష్,టాం టామ్ గుంట మదుగు సుబ్బరామరాజు, భవానీ శంకర్ .తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో రౌడీయిజం, అరాచకం తప్ప అభివృద్దేది.?

**– నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మైనంపల్లి చేసిందేమి లేదు**

**– ప్రభుత్వ నిధులే ఖర్చు చేయలేదు, సొంత నిధులు ఖర్చు చేశారట.?**

**– అభివృద్ధిలో వెనుకబడిపోయిన మల్కాజిగిరి నియోజకవర్గం**

**– బీఆర్ఎస్ పార్టీ మంత్రి మల్లారెడ్డి చెప్పిన వాస్తవ నిజలపై ప్రజలు మేల్కొనాలి**



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి అసెంబ్లీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 5 ఏండ్లలలో అరాచకం తప్ప మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. కాన్స్టెన్సీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద ఎమ్మెల్యే మైనంపల్లి పెట్టిన ఖర్చులు పెద్ద గుండు సున్నా అని గతంలో చెప్పినప్పటికీ అప్పటి టిఆర్ఎస్ నాయకులు నిధులను ఎమ్మెల్యే మైనంపల్లి ఇస్తున్నట్టుగా ప్రజలను ఘోరంగా మభ్య పెట్టారన్నారు. పదేపదే ప్రశ్నించిన కార్పొరేటర్ డివిజన్ లో అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం తీవ్రంగా చేశారని కోవిడ్ మహమ్మారి లో సైతం మానవత్వం లేకుండా కోవిడ్ టెస్టింగ్ సైతం అడ్డుకునే పని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా వాస్తవాలు మాట్లాడిన వారిపై అనేక మైనటువంటి అక్రమ కేసులను పెట్టించారన్నారు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నట్లుగా, దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఈరోజు ప్రజాస్వామ్యం గురించి మైనంపల్లి మాట్లాడడం సిగ్గుచేటని కార్పొరేటర్ శ్రవణ్ మండిపడ్డారు.వాస్తవాలు మాట్లాడిన వాళ్లపై నువ్వు పెట్టించిన అక్రమ కేసుల మాటేంటి.? నువ్వు ఆపిన అభివృద్ధి పనుల సంగతేంటి.? అభివృద్ధి నేర్చుకోక ప్రజలు పడుతున్న అవస్థలను ప్రజల ప్రశ్నిస్తున్నారన్నారు.మల్కాజిగిరి ప్రజలకు ఎమ్మెల్యే మైనంపల్లి ఏమి చేయకపోయినా పర్లేదు కానీ రౌడీయిజం ఆపేసి, అభివృద్ధి పనులను అడ్డుకోకుండా ఉంటే ఎంతో అభివృద్ధి చెందేదని మైనంపల్లి గెలిచిన నాటి నుండి మల్కాజిగిరి నియోజకవర్గం 20

స ం వ త్స రా లు

అ భి వృ ద్ధి లో

వెనకకు వెళ్ళిందని సాక్షాత్ మంత్రి మల్లారెడ్డి ఈ విషయం తెలిపారన్న సంగతి గుర్తు చేశారు. మంత్రి కేటీఆర్ అండదండలతోనే మైనంపల్లి ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులు ఖర్చు చేయలేదని ఇక సొంత నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఎంతో హంగు ఆర్భాటం చేయడం విడురంగా ఉందన్నారు. ప్రభుత్వ నిధులే ఖర్చు చేయలేని ఎమ్మెల్యే సొంత నిధులు ఖర్చు చేస్తా అనడం విడ్డూరంగా ఉందని మంత్రి మల్లారెడ్డి ఈ విషయం ముక్కు సూటిగా చెప్పడం తో నియోజకవర్గ ప్రజలకు వాస్తవాలు తెలిసినాయి అన్నారు.

ఇప్పుడు పార్టీ మారిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి చెందిన మంత్రి మల్లారెడ్డి స్వయంగా తన నోటితోనే మైనంపల్లి మల్కాజ్గిరి కి చేసింది ఏమీ లేదు అని చెప్పడం నిజం కాదా.? అన్నారు. మంత్రి మల్లారెడ్డి నిజం చెప్పారని గతంలో ఈ విషయం చెప్పినందుకు దాడులు చేయించి మానసిక ఉల్లాసం పొందారని తెలిపారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలారా ఇది అసలు నిజం



బిజెపి పార్టీ కార్పొరేటర్లుగా మైనంపల్లి వ్యవహారంను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతిసారి సొంత నిధులను ఖర్చు చేశానని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మొదట నువ్వు ప్రభుత్వం ఇచ్చిన నిధులను ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తే ఎంతో అభివృద్ధి జరిగేదని వాటిని ఖర్చు చేసి సరిపోని పక్షంలో సొంత నిధులను ఖర్చు చేస్తే బాగుండేదని కానీ ప్రభుత్వమిచ్చిన నిధులను ఖర్చు చేయలేని మీరు సొంత నిధులను ఖర్చు చేస్తున్నామని చెప్పడం మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు అసలు నమ్మడం లేదన్నారు. కనీసం ఈ నెలలోపులైనా నిధులను ప్రజల మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు.

## దమ్ముంటే రా.. తేల్చుకుందాం

వెంకట్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే రా తేల్చుకుందాం ఎవరికి డిపాజిట్ రాదో తేల్చుకుందాం అంటూ కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.రాజకీయాల్లో యుద్ధం నేరుగా చేయాలని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చేసిందే చెప్పాలన్నారు. 55 ఏళ్లు అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నామని బీజేపీ నేతలు చెప్తున్నారు. అయితే అన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తాము కూడా ఏం చేశామో చెప్తామని తెలిపారు. సూర్యాపేటలో మెడికల్ కాలేజీ ప్రారంభమైంది పీజీ సీట్లు కూడా వచ్చాయని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. సూర్యాపేటలో ఐటీ హబ్ ప్రారంభమైందన్నారు. కలలో కూడా ఎవరూ ఊహించని విధంగా సూర్యాపేట జిల్లా అయిందన్నారు. ఇప్పుడు నల్గొండకు పోవాల్సిన అవసరం కూడా లేకుండా పోయిందన్నారు. కడుపు నిండా సంక్షేమం, కంటి ముందు అభివృద్ధి ఉందని చెప్పుకొచ్చారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని జగదీశ్ రెడ్డిని ఆశీర్వదించి 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ ప్రజలకు సూచించారు.

## 'మహా' విషాదం

మారింది. నాందేడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ మహా విషాదం చోటు చేసుకుంది. మందులు, వైద్య సిబ్బంది కొరత కారణంగా 24 గంటల వ్యవధిలోనే 24 మంది మృతి చెందడం ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతోంది. ఆ 24 మందిలో 12 మంది అదే 24 గంటల వ్యవధిలో పుట్టిన వారు ఉండటం తీవ్ర సంచలనంగా మారింది. గడిచిన 24 గంటల వ్యవధిలో తమ ఆస్పత్రిలో 24 మంది మృతి చెందినట్లు నాందేడ్ ప్రభుత్వాసుపత్రి డీన్ శంకర్‌రావు చవాన్ స్పష్టం చేశారు. అయితే అందులో 12 మంది నవజాత శిశువులు ఉన్నారని.. వారిలో ఆరుగురు మగ శిశువులు, మరో ఆరుగురు మగ శిశువులు ఉన్నట్లు వెల్లడించారు. అయితే చనిపోయిన మరో 12 మంది రోగులు వివిధ వ్యాధులు సోకిన వారని డీన్ చెప్పారు. అందులో ముఖ్యంగా పాముకాటుకు గురైన వారు ఉన్నట్లు తెలిపారు. అయితే నాందేడ్ ఆస్పత్రిలో పలువురు సిబ్బందిని బదిలీ చేయడంతో రోగులకు సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నట్టు వెల్లడించారు. నాందేడ్ ఆస్పత్రిలో నమోదైన ఈ మరణాలపై వైద్యుడు డా.శ్యామ్‌రావు వకోడే స్పందించారు. ఆస్పత్రిలో సరిపడా సిబ్బంది లేక ఇబ్బందులు వచ్చాయిని రోగుల కోసం కేటాయించిన బడ్జెట్ కూడా సర్దుబాటు కాలేదని పేర్కొన్నారు.అయితే ఒకేరోజు ఒకే ఆస్పత్రిలో 24 మంది చనిపోవడం రాజకీయంగా తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ఈ అంశంపై మహారాష్ట్రలో ఉన్న విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. బీజేపీ, ఏక్‌నాథ్ శిందే- శివసేన, ఎన్సీపీ- అజిత్ వర్గం నేతృత్వంలోని ట్రిపుల్ ఇంజిన్ సర్కారే ఈ 24 మరణాలకు బాధ్యత వహించాలని మహా వికాస్ అఘాఢీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆస్పత్రిలో ఒకేరోజు 12మంది నవజాతా శిశువులతో పాటు 24 మంది మృతి చెందిన ఘటనను ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే తీవ్రంగా ఖండించారు. ఈ మరణాలు సాధారణంగా జరిగినవి కావని వీటిపై సమగ్ర దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. అయితే గతంలో థానే పట్టణంలో చూపిన నిర్లక్ష్యం, అజాగ్రత్తే ఈసారి కూడా కనిపించిందని సుప్రియా సూలే విమర్శలు గుప్పించారు. ఈ ఘటనకు బాధ్యతగా సంబంధిత మంత్రులతో రాజీనామా చేయించాలని మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని సీఎం ఏక్‌నాథ్ శిందేను సుప్రియా సూలే కోరారు. మహారాష్ట్ర ప్రజల ప్రాణాలంటే అంత చులకననా అంటూ మండిపడ్డారు. ఆస్పత్రుల్లో తీవ్రంగా మందుల కొరత ఉందని సకాలంలో వైద్య సేవలు అందడం లేదని నాందేడ్ ఆస్పత్రిలో ఉన్న రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో విషాదం చోటుచేసుకుంది. ఠాణే ప్రభుత్వ ఆస్పత్రి దుర్ఘటన మరువక ముందే తాజాగా నాందేడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో దారుణం వెలుగుచూసింది. ఒకేరోజు 24 మంది మృత్యువాతపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మృతుల్లో 12మంది నవజాత శిశువులు ఉండటం పెను విషాదం రేపుతోంది. ఆస్పత్రిలో ఔషధాలు, సిబ్బంది కొరత వల్లే ఈ దారుణం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది.

## ప్రధాని టూర్‌కి తెలంగాణ సీనియర్లు దూరం

సిద్ధమయ్యారు. పార్టీ జాతీయ కార్యవర్గసభ్యురాలు విజయశాంతి నివాసంలో రహస్యంగా భేటీ అయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. 9 మంది మాజీ ఎంపీలు మూకుమ్మడిగా రాజీనామా చేసి, కాంగ్రెస్ చేరాలని భావించారు. కాంగ్రెస్ నేతలకు టచ్ లోకి వెళ్లి, ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇంతలోనే ఏమైందో ఏమో పార్టీ మార్పుపై సైలెంట్ అయిపోయారు. పార్టీలో ఏ స్థాయి వ్యక్తి వచ్చినా, ఆ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ప్రధాని మోడీ మహబూబ్ నగర్ కు దూరంగా ఉన్నారు.

### మారుతున్న సమీకరణాలు

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు, పార్టీ అధిష్ఠానం వైఖరిపై సీనియర్లు చర్చించుకున్నారు. బండి సంజయ్ హయాంలో గులాబీ పార్టీపై అగ్రెసివ్ గా వ్యవహరించారు. తెలంగాణలో కమలం పార్టీకి కొత్త జోష్ తీసుకొచ్చారు. అది ఇప్పుడు కనిపించడం లేదన్నది సీనియర్ల వాదన. కిషన్ రెడ్డి అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికార పార్టీపై దూకుడుగా వ్యవహరించడం లేదు. బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటే న్న ప్రచారానికి ఊతమిచ్చినట్లు అవుతోందని అంటున్నారు. సీఎం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఉద్యమకారులంతా బీజేపీ వైపు మొగ్గుచూపారు. వారికి సరైన గుర్తింపు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ వ్యవహారం సీనియర్లకు ఆగ్రమం తెప్పించింది. అధినాయకత్వం వైఖరి స్పష్టం కాకపోవడంతో అసంతృప్త సీనియర్లు వరుస భేటీలు నిర్వహించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

### అనుకున్నది ఒకటి, అయినది ఒక్కటి

ప్రధాని మోడీ మహబూబ్ నగర్ పర్యటనతో పార్టీలో తమ పాత్రపై క్లారిటీ వస్తుందని సీనియర్లు భావించారు. అనుకున్నది ఒకటి, అయినది ఒక్కటి అన్నట్లు వారి గురించి ఎవరు పట్టించుకోలేదు. మన అవసరం పార్టీకి అవసరం లేనపుడు, ఇంకెందుకు ఉండాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే వీరంతా త్వరలోనే కాంగ్రెస్ కండువా కప్పుకుంటారన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సోదరుడు, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో టచ్‌లోకి వెళ్లారని మరోవైపు విజయశాంతి, వివేక్‌లు కూడా సొంత గూటికి చేరాలని ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం.

# సత్యమేవ జయతే దీక్ష

అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రనాయుడు తనను అన్యాయంగా అరెస్ట్ చేశారని , తన హక్కులను కాలరాశారని గాంధేయపద్ధతిలో నిరాహారదీక్ష చేశారు. గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకూ పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోలేదు. ఆయనకు మద్దతుగా బయట టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్షల్లో పాల్గొన్నారు.

### ఢిల్లీలో లోకేష్ - రాజమండ్రిలో భువనేశ్వరి దీక్షలు

చంద్రబాబు కేసు విషయంపై సుప్రీంకోర్టులో వాదనల కోసం న్యాయనిపుణులతో సంప్రదించేందుకు నారా లోకేష్ ఢిల్లీలో ఉన్నారు. ఈ సందర్భంగా గాంధీ జయంతి రోజున ఢిల్లీలోనే నిరాహారదీక్ష చేశారు. ఈ శిబిరానికి సొంత పార్టీ నేతలతో పాటు ఇతరులు పలువురు వచ్చి సంఘీభావం తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్స్ సంఘం నాయకుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురామకృష్ణరాజుతో పాటు చాలా మంది జాతీయ పార్టీల నేతలు వచ్చి లోకేష్‌కు తమ సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అక్రమ కేసుల నుంచి త్వరలోనే బయటపడతారన్నారు. మరో వైపు నారా భువనేశ్వరి రాజమండ్రి టీడీపీ ఆఫీసు ముందు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో దీక్ష చేశారు. ఈ దీక్షా శిబిరానికి పెద్ద ఎత్తువ మహిళలు తరలి వచ్చి సంఘీభావం తెలిపారు.

### రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావం తెలిపిన క్యాడర్

ఊరూవాడా టీడీపీ శ్రేణులతో పాటు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తున్న సానుభూతిపరులు కూడా దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్ష సాధింపులేనని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల్ని జైల్లో పెట్టి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి గెలిచేయాలనుకోవడం నియంతల లక్షణమని మండిపడ్డారు. తమకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నా తాము మాత్రం గాంధీ మార్గంలోనే పోరాడతామని స్పష్టం చేశారు. గాంధీ జయంతి కాబట్టి దీక్షలు చేశామని నేడు మరో విధంగా నిరసన తెలియచేస్తామని అంటున్నారు. తెలంగాణలోనూ నిరసన దీక్షలు జరిగాయి. ఏపీ ప్రభుత్వ అక్రమ కేసులపై పోరాడేందుకు చంద్రబాబుకు మద్దతుగా ఉండేందుకు టీడీపీ ఎలాంటి కార్యక్రమం చేపట్టినా ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని చెబుతున్నారు.

### సుప్రీంకోర్టులో నేడే విచారణ

టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అరెస్ట్ అక్రమమంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేసు విషయంలో అక్టోబర్ 3 మంగళవారం అత్యంత కీలకం కానుంది. జస్టిస్ అనిరుథ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది బెంచ్ విచారణ జరపనుంది . కోర్ట నెంబర్ 6 అరవై మూడో కేసుగా విచారణకు వస్తుంది.

వాస్తవానికి సుప్రీంకోర్టులో మొన్న బుధవారమే విచారణ జరగాల్సి ఉండగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్ ధర్మాసనంలో జస్టిస్ భట్టి నాట్ బిఫోర్ మి కారణాన్ని ప్రస్తావించడంతో విచారణ వాయిదా పడింది. భట్టి సభ్యుడిగా లేని బెంచ్ ముందు విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రయత్నించారు. అయితే కేసు అత్యవసర పరిస్థితి దృష్టిలో ఉంచుకుని త్వరగా విచారణ చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. దాంతో కేసును జస్టిస్ అనిరుథ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది బెంచ్‌కు బదిలీ చేసి విచారణను అక్టోబర్ 3 మంగళవారానికి వాయిదా వేశారు

## మన పెరట్లో చైనా పాగావేయనుందా.?

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మనకు చేరువగా హింద ూా మహాసముద్ర జలాల్లో ఉండే దీవుల సముదాయమైన మాల్దీవుల్లో ప్రభుత్వం మారుతోంది. మాల్దీవులు అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఇబ్రహీం మహ్మద్ సోలిహ్ ఓడిపోగా ఆయన ప్రత్యర్థి మహ్మద్ ముయిజ్జు విజయం సాధించారు. దీంతో భారత్‌కు 'మాల్దీవుల' తలనొప్పి మొదలయ్యే అవకాశం ఉంది. ఓ చిన్న ద్వీప దేశంలో ప్రభుత్వం మారితే మనకేంటి.? అక్కడ ఎవరు అధికారంలో ఉంటే మనకేం సంబంధం అనుకుంటున్నారా.? మాల్దీవులు చాలా చిన్న ద్వీప దేశమే కావచ్చు ఆ దేశ జనాభా కేవలం 5.2 లక్షలే కావచ్చు. కానీ హిందూ మహాసముద్రంలో భారత్‌కు కేవలం 2 వేల కి.మీ. దూరంలో వ్యూహాత్మక ప్రాంతంలో ఆ దేశం ఉంది. మాల్దీవులు మొదటి నుంచి భారత్‌కు నమ్మకమైన నేస్తం. దశాబ్దాలుగా ఈ దేశంపై భారత్ ప్రభావం ఎక్కువ. రక్షణ రంగం, వాణిజ్యంలో సాయం చేస్తూ మాల్దీవులపై భారత్ తన ప్రభావాన్ని కొనసాగిస్తూ వస్తోంది. మాల్దీవులపై భారత్ ప్రభావం ఎంతలా ఉంటుందంటే ఇక్కడి ఎన్నికలు భారత్ అనుకూల పార్టీ వర్సెస్ ప్రతికూల పార్టీ అనేలా మారాయి. 2018తోపాటు ఈసారి కూడా ఇలాగే ఎన్నికలు జరిగాయి.

### భారత్‌ది పెద్దన్న పాత్ర

1965లో మాల్దీవులు బ్రిటన్ నుంచి స్వతంత్రం ప్రకటించుకుంది. తొలినాళ్లలో మాల్దీవులను దేశంగా గుర్తించిన కొద్ది దేశాల్లో భారత్ ఒకటి. 1988లో రాజీవ్ గాంధీ ప్రధాని ఉన్న సమయంలో ఆ దేశ అధ్యక్షుడైన మవూన్ అబ్దుల్ గయూమ్‌ను పదవి నుంచి తప్పించే కుట్రలను ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగి రాత్రికి రాత్రే భగ్నం చేసింది. 2008లో ఆ దేశం ప్రజాస్వామ్య విధానంలోకి మారేందుకు కూడా ఇండియా సహకరించింది. దీంతో మాల్దీవులు మొదటి నుంచి 'ఇండియా ఫస్ట్' విధానాన్ని అనుసరిస్తోంది. ఇప్పుడు అధ్యక్ష పదవి నుంచి దిగిపోనున్న సోలిహ్ సైతం భారత్‌కు గట్టి మద్దతుదారు. నవంబర్ 17 వరకూ ఆయనే ఆపద్ధర్మ అధ్యక్షుడిగా కొనసాగుతారు.

### చైనా అంటే ఇష్టం

త్వరలో మాల్దీవులు అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టనున్న ముయిజ్జు చైనా అనుకూలుడు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న ప్రోగ్రసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవుస్‌కి చైనా అంటే వల్లమాలిన ప్రేమ. దీని అర్థమేంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదుగా. మాల్దీవుల్లో ప్రభుత్వం మారనుండటంతో విదేశాంగ విధానంపై, ముఖ్యంగా భారత్‌తో సంబంధాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. గతంలో శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో చైనా అనుకూల ప్రభుత్వాలు కొలువుదీరినప్పుడు భారత్ పట్ల ఆ దేశాల వైఖరి ఎలా మారిందో గమనించిన వారికి ఇప్పుడు మాల్దీవుల పరిణామాలు తేలిగ్గా అర్థమవుతాయి.

### యెమిన్ హయాంలో చైనాకు దగ్గరైన మాల్దీవులు

2013-18 మధ్య మాల్దీవులు అధ్యక్షుడిగా పని చేసిన అబ్దుల్లా యెమిన్ ముయిజ్జుకు మెంటార్ (గురువు). ఆయన హయాంలోనే భారత్-మాల్దీవుల సంబంధాలు దెబ్బతినడం మొదలైంది. యెమిన్ భారత్‌కు బదులు చైనాకు ప్రాధాన్యం ఇచ్చాడు.

యెమిన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే మాల్దీవులు చైనా దగ్గర చేసిన అప్పులు 20 శాతం పెరిగాయి. యెమిన్ అధికారంలో ఉన్నప్పుడే మాల్దీవులు సైతం బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో భాగమైంది. గతంలో మంత్రిగా పని చేసిన మయిజ్జు తమ దేశం బీఆర్ఐలో చేరడంలో, చైనా నుంచి నిధులు రాబట్టడంలో కీలక పాత్ర పోషించాడు.

### 'ఇండియా ఔట్' ప్రచారం

'మా పార్టీ అధికారంలోకి వస్తే చైనాతో సంబంధాల విషయంలో నూతన అధ్యాయం మొదలవుతుంది' అని గత ఏడాది చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో సమావేశం సందర్భంగా ముయిజ్జు వ్యాఖ్యానించాడు. దీన్ని బట్టి అతడు చైనాకి ఎంత అనుకూలుడో అర్థం చేసుకోవచ్చు. 2020లోనే 'ఇండియా ఔట్' అనే ప్రచారాన్ని ప్రోగ్రసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవుస్ పార్టీ మొదలుపెట్టింది.

### సంబంధాలపై ప్రభావం.?

2018లో సొలిహ్ అధికారంలోకి వచ్చాక మాల్దీవుల్లో భారత్ ప్రాబల్యం పెరిగిందని త్వరలో ముయిజ్జు ఆరోపిస్తున్నారు.

మాల్దీవుల్లో భారత సైన్యం ఉండటాన్ని ఆయన ఖండిస్తూ వచ్చారు. కేవలం డాక్ యార్డ్ నిర్మాణం కోసమే భారత సైన్యం మాల్దీవుల్లో ఉందని సోలిహ్ వివరణ ఇచ్చారు. దీని వల్ల తమ దేశ సార్వభౌమత్వానికి ఎలాంటి భంగం వాటిల్లబోదని సోలిహ్ గతంలో భరోసా ఇచ్చారు. అయితే, తాను అధికారంలోకి వస్తే మాల్దీవుల నుంచి భారత బలగాలను తొలగిస్తానని.. తమ దేశ వాణిజ్య సంబంధాలను 'బ్యాలెన్స్' చేస్తానని ముయిజ్జు హామీ ఇచ్చాడు. ఇప్పటి వరకూ వాణిజ్యం విషయంలో ఆ దేశ ప్రధాన భాగస్వామి భారత్. ముయిజ్జు మాటలకు అర్థం.. సైనికపరంగా, వాణిజ్యం పరంగా భారత్ అనుకూల ధోరణితో ఉండబోమనే.

### మరో శ్రీలంకలా మారుతుందా.?

చైనా అనుకూల పార్టీమాల్దీవుల్లో అధికారంలోకి రానుండటంతో.. ఇప్పుడు ఆ దేశం సైతం మరో శ్రీలంక మాదిరిగా మారే అవకాశం ఉందని భారత్ ఆందోళన చెందుతోంది. ఇక వ్యాపారం పరంగానూ భారత్‌కు పోటీగా చైనా సంస్థలను మాల్దీవుల కొత్త ప్రభుత్వం ప్రోత్సహించే అవకాశం ఉంది. హిందూ మహాసముద్రంలో ప్రాబల్యం పెంచుకుంటోన్న చైనాకు మాల్దీవుల నూతన ప్రభుత్వం ద్వారాలు తెరిస్తే.. అది మనకు ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. మన పెరట్లోకి శత్రువు చొచ్చుకొస్తున్నాడన్నమాట. ఈ పరిస్థితిని భారత్ ఎలా టాకిల్ చేస్తుందో చూడాలి.

## మిమ్మల్ని తెలంగాణ ప్రజలు నమ్మరు

మోదీ ప్రస్తావించలేదని ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడానికే మోదీ తెలంగాణలో పర్యటనలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్నచోట ఓట్లు చీల్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ పరోక్షంగా బీఆర్ఎస్‌ను గెలిపించాలని చూస్తున్నారన్నారు. 'మోదీ మహబూబ్ నగర్ పర్యటనలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటిస్తారని అనుకున్నాం. తెలంగాణకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు తీసుకుంటారని ఆశించాం. ఐటీఐఆర్ కారిడార్‌ను పునరుద్ధరిస్తారని ఆశించాం. బయ్యారం ఉక్కు కర్మాగారంతో పాటు విభజన హామీలను అమలు చేస్తారని ఆశించాం. వీటిలో ఏ అంశాలను ప్రధాని ప్రస్తావించలేదు. పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ గతంలో ఇచ్చిన హామీలే. మోదీ తెలంగాణపై వివక్ష చూపుతున్నారు. విభజన హామీలు అమలు చేయకపోవడంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది.తెలంగాణ ఏర్పాటు ప్రక్రియనే మోదీ తప్పు పట్టారు. అలాంటి మోదీ సభను పాలమూరు జిల్లాలో నిర్వహించినందుకు డీకే అరుణ, జితేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. మోదీ పర్యటన ఖర్చుతో పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయొచ్చు. విభజన హామీలపై మోదీ స్పష్టత ఇవ్వాలి. బిల్లా రంగాలు కాంగ్రెస్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్ మెంట్, మైనారిటీ రిజర్వేషన్ అమలు చేసింది కాంగ్రెస్. 2004 నుంచి 2014 వరకు ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ అమలు చేసి చూపింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఈ పథకాలను అమలు చేసి చూపాం. ఈ బిల్లా రంగాలకు రాజ్యాంగం విలువ తెలియదు. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేని బిల్లా రంగాలు ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని మాట్లాడుతున్నారు. బిల్లా రంగాలకు సూటిగా సవాల్ విసురుతున్నా 2004 నుంచి 2014 వరకు మేం ఇచ్చిన హామీల అమలు పై చర్చకు రండి. 20014 నుంచి 2023 వరకు మీరు ఇచ్చిన హామీల అమలుపై చర్చకు మేం రెడీ. మా పదేళ్ల పాలన మీ పదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా ? సన్నాసి లాజిక్కులు, సన్నాయి నొక్కులు మానుకోండి. రాష్ట్రాల ఆదాయం, ప్రజల అవసరాలనుబట్టి పథకాలు ఉంటాయి. మీరు ఏడ్చి పెడబొబ్బలు పెట్టినా మిమ్మల్ని తెలంగాణ ప్రజలు నమ్మరు. కాంగ్రెస్‌లో బహునాయకత్వం ఉంటే తప్పేంటి ? బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు ఇస్తే తప్పేముంది ? అయినా రాజస్థాన్, ఛత్తీస్ గడ్, కర్ణాటకలో సీఎంలు మారారా ?' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.మాట ఇస్తే అమలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆనాడు అమలు చేశామని.. ఇప్పుడూ ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతికత బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లేదని అన్నారు. తెలంగాణ సమాజం కేసీఆర్‌ను ఎప్పటికీ నమ్మదని క్షమించదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఏపీలో రాజకీయం అంతా బీజేపీకి తెలిసే జరుగుతోందా.?

చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. చంద్రబాబు అరెస్ట్ ఆ పార్టీ ప్రమేయం బీజేపీ ఆశీస్సులు ఉన్నాయని వామపక్షాలతో పాటు ఇతర పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. విమర్శలు గుప్పిస్తున్నాయి. చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని బీజేపీ నేతలు కూడా ఖండించారు. కానీ వారి ఖండనలు కూడా కృతకంగా ఉన్నాయన్న వాదన వినిపిస్తోంది. ఈ అంశంపై బీజేపీ, వైసీపీ కలిసే రాజకీయం చేస్తున్నారని అంటున్నారు.

### బీజేపీకి తెలిసినా సమాఖ్య స్ఫూర్తి కోసం బీజేపీ మాట్లాడటం లేదంటున్న పవన్

ఏపీలో జరుగుతున్న అన్ని అంశాలపై కేంద్రానికి సమాచారం ఉంటుంది. కానీ ప్రతి విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోలేదని పవన్ కల్యాణ్ అంటున్నారు. రాష్ట్రాల ప్రభుత్వాలను కూడా ప్రజలు ఎన్నుకున్నారు. ఆయా ప్రభుత్వాల విధుల్లో కేంద్రం జోక్యం చేసుకోలేదు. ఇదే విషయాన్ని పవన్ చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏం జరుగుతుందో ప్రధాని మోదీకి తెలుసని శాంతి భద్రతలు, సీఐడీ అన్నీ రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయన్నారు. వీటిపై కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఉంటుంది కానీ తాము చర్యలు తీసుకునే అధికారం తమ దగ్గరకు వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటుందని చెబుతున్నారు.

### బెంగాల్ లో తామే బాధితులమంటున్న బీజేపీ

బీజేపీ నేతలు కూడా వైసీపీపై పోరాడుతున్నామని చాలా కాలంగా చెబుతున్నారు. ఏపీ కంటే ఘోరమైన రాజకీయ హింస బెంగాల్ లో ఉంటుందని అక్కడ తాము బాధితులమని బీజేపీ నేతలు గుర్తు చ్తేన్నారు. బెంగాల్ లో రాజకీయ హింస ఎక్కువగా ఉంటుంది. అయినా అక్కడ బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తుంది.

ప్రజా ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలనుకుకోలేదు. ఇక్కడే బీజేపీ సమాఖ్య స్ఫూర్తిని ఎలా గౌరవిస్తుందో అర్థం చేసుకోవచ్చునని ఏపీలోనూ అంతే వ్యవహరిస్తోందని బీజేపీ నేతలంటున్నారు. వైసీపీకి సహకారం అనేది కరెక్ట్ కాదని చెబుతున్నారు. పవన్ కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు.

## ఉద్యోగులకు కేసీఆర్ గుడ్‌న్యూస్

రాజేందర్, మారం జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్సీ కమిటీ ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ ఎన్ శివశంకర్, సభ్యుడిగా రిటైర్డ్ ఐఏఎస్ బీ రామయ్యలను నియమించడంతో పాటు మధ్యంతర భృతి ప్రకటించినందుకు రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేటీఆర్ మా రాయికల్ సమస్యల జర చూడు

# రాయికల్ మండల ప్రజాల విజ్ఞప్తి



రాయికల్(ప్రశ్న న్యూస్) రాయికల్ పట్టణానికి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ 25 కోట్లు మంజూరు చేసి పట్టణ అభివృద్ధి పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుక పోతున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సమస్యలను గుర్తు చేస్తున్నారు

### రాయికల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం పున ప్రారంభించాలి..

రాయికల్ పట్టణంలో గతంలో పైలెట్ ప్రాజెక్టుగా సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు విజయవంతంగా అత్యధిక ఆధాయంతో నడిచిన కార్యాలయాన్ని తీరా తీసి వేయడంతో మళ్లీ మండల వాసులకు జగిత్యాల దూర భారం తప్పడం లేదు జగిత్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ నిమిత్తం వెళ్లాలంటే ఖర్చులు మరియు రవాణా చార్జులు అధనంగాఖర్చు కావడంతో పాటు ఒకటి లేదా రెండు రోజులు రిజిస్ట్రేషన్ తిరగవలసిన పరిస్థితి ఉండడంతో ప్రజాల సమయం కూడా వృధా అవుతుంది జిల్లాతో పోటీపడే అభివృద్ధి చెందుతున్న రాయికల్ మండలానికి సబ్ రిజిస్టర్ కార్యాలయం పునః ప్రారంభించాలని డిమాండ్ ను ప్రజలు పదేపదే వ్యక్తం చేస్తున్నారుకేటీఆర్ చొరవ చూపితే , సబ్ రిజిస్టర్ కార్యాలయం రాయికల్ పున ప్రారంభం సాధ్యమవుతుంది అని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూత..

రాయికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు జాయిన్ కాక మూతపడింది పూర్తిస్థాయి సిబ్బందితో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పున ప్రారంభించాలని నిరుపేద విద్యార్థులు వేడుకుంటున్నారు.

### అగ్నిమాపక కేంద్రం తీరని కలానే..

జగిత్యాల జిల్లాలోని అతి పెద్ద మండలంగా పేరున్న రాయికల్ మండలంలో అనేక అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో అధిక నష్టం జరుగుతుంది ఇతర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్ రావాలంటే గంట నుండి రెండు గంటల సమయం పట్టడంతో తీవ్రమైన పూర్తి నష్ట నివారణ అసాధ్యం గా మారింది తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు



చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# లక్కీ డ్రా లో లడ్డు



నకిరేకల్ (ప్రశ్న న్యూస్) నకిరేకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు 25 వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ సందర్భంగా కాణిపాక మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఉత్సవాలలో భాగంగా భజనలు గీతా పారాయణం కుంకుమ పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు



అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే కాణిపాకం నుండి ప్రత్యేకంగా లడ్డు ప్రసాదం తెప్పించి 25 కేజీలు స్వామివారికి నివేదించడం జరిగింది లడ్డు 25 రూపాయలు టోకెన్ ద్వారా డ్రా తీయడం జరిగింది. డ్రాలో 2000 మంది పాల్గొనగా రామాంజపురం ఉపసర్పంచ్ సామ అమరేందర్ రెడ్డి కి టోకెన్ నెంబర్ 1937 వెళ్లడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో లడ్డు, గణేష్ నవరాత్రి ఉత్సవాలు రాజకీయంగా మారిన వేళ లడ్డు ప్రసాదానికి 25 రూపాయలు పెట్టి అందరిని సమానంగా చూస్తూ లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది. నవరాత్రి ఉత్సవాలు వెంకటేశ్వర కాలనీ యూత్ వారిచే నిర్వహించడం జరిగింది అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో నిర్వహించడం జరిగింది.

# గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం ఇదేనా.?

- సత్యాగ్రహదీక్షలో తేదేపా మాజీ మంత్రులు, నాయకులు
- టీడీపీ నాయకుల, కార్యకర్తల పోరాటాలు వృధా పోవు.
- చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలుగుతూ, ఒక నియంత పాలనలో ప్రజలు,ఆంధ్రప్రదేశ్ మగ్గిపోతోందని, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నా రాజ్యాంగసంస్థలు చేష్టలుడిగి చూస్తుండడం దురదృష్టకరమని, మహాత్ముడు కలలుగన్న స్వరాజ్యం ఇదేనాయని మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా సత్యాగ్రహదీక్షలో భాగంగా టీడీపీ: నేతలు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా మేలుకోకుంటే ఆంధ్రుల భవిష్యత్ ప్రశ్నార్థకమౌతుందని ఆవేదన వెలిబుచ్చారు. గందరగోళాలు సృష్టించే శక్తిసామర్థ్యాలు, బలాలు ఉన్నా. గాంధీ మార్గం లో శాంతియుత నిరసనలు చేస్తున్నాం. చంద్రబాబు ను అరెస్ట్ చేసి జగన్ మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారు. అది ఎక్కువ కాలం నిలవదు. రాష్ట్ర భవిష్యత్తు ను బాగుచేసి, రాష్ట్రాన్ని ముందుకు నడపగల నాయకుడు చంద్రబాబు అని ప్రజలు నిర్ధారించుకున్నారు. టీడీపీ నాయకుల, కార్యకర్తల పోరాటాలు వృధా పోవు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో సర్వేపల్లి నియోజకవర్గం, బ్రహ్మదేవి గ్రామంలో నిర్వహించిన సత్యమేవ జయతే దీక్ష లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి పాల్గొన్నారు. -ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ కి దీనికన్నా సంక్షోభం మరొకటి రాదని, ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా వైసీపీ టీడీపీ ను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. గందరగోళాలు సృష్టించకుండా, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయకుండా, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, దాదాపు నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ మార్గంలో శాంతియుత నిరసనలు చేస్తున్నారని అన్నారు. రాస్తా రోకోలు, భారీ నిరసనలు చేసే శక్తి సామర్థ్యాలు, బలాలు ఉన్నా, గాంధీ మార్గంలో నిరసనలు ప్రదర్శిస్తున్నామని, మనకుండే ఆవేశాన్ని, క్రోధాన్ని, బాధను దిగమింగుకుని, చట్టాలు, న్యాయం పై నమ్మకంతో పోరాడుతున్నామని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, రాష్ట్ర భవిష్యత్తు ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రజల పై ఉందని తెలిపారు. చంద్రబాబు ను అరెస్ట్ చేసి జగన్ మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని అది ఎక్కువ కాలం నిలవదు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, రాష్ట్ర భవిష్యత్తు ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రజల పై ఉందని తెలిపారు. చంద్రబాబు ను అరెస్ట్ చేసి జగన్ మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని అది ఎక్కువ కాలం నిలవదు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును బాగు చేసి, రాష్ట్రాన్ని ముందుకు నడపగలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని ప్రజలు నిర్ధారించుకున్నారని అన్నారు. టీడీపీ నాయకుల కార్యకర్తల పోరాటాలు వృధా పోవని, చంద్రబాబు త్వరలో కడిగిన ముత్యంలా బయటకి వస్తారని, కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు రాధా కృష్ణంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, గాలి రామకృష్ణా రెడ్డి, గుమ్మడి రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ**

**ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా (ప్రశ్న న్యూస్)మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యం , అహింస, సత్యాగ్రహం, అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప యోధుడు గాంధీజీ అని ఈతరం రేపటితరం గాంధీ జీవన మార్గాన్ని తప్పక అధ్యయనం చేసుకోవాలని మహాత్మగాంధీ గాంధీ జయంతి సందర్భంగాతెలియజేసుకుంటూ మహాత్మునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ గోల్లురి అంజయ్య,డివిజన్ అధ్యక్షుడు దప్పు గిరి, ప్రధాన కార్యదర్శి సార అనిల్ , మహిళా అధ్యక్షురాలు నవనీత రెడ్డి కాలనీ అధ్యక్షులు కుమారి,విద్యాసాగర్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లేశ్ వంశిరాజ్, బాల్ రెడ్డి , కనకరాజు గౌడ్,శివ కుమార్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, చక్రపాణి గౌడ్, తాల్ల వెంకటేశ్ గౌడ్,రఘు,%+% .కృష్ణ,సంపత్, శేఖర్ నాయక్,రామకృష్ణ,కాలనీ ప్రెసిడెంట్లు, డివిజన్ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జీకేలో గాంధీజయంతి వేడుకల్లో పాల్గొన్న కేఎస్సార్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందల ఏళ్ల పాటు తెల్లదొరల పాలనలో బానిసలుగా మారిన భారతీయులకు సత్యం, అహింస, శాంతి అనే మార్గాలను బలంగా నమ్మి భారతీయులకు, దేశానికి స్వాంతంత్ర్యం సంపాదించిపెట్టిన గొప్ప మహనీయుడు మన బాపూజీ గాంధీ అని కొనియాడుతూ అలాంటి మహనీయుడి జన్మదినోత్సవాన్ని ఏటా అహింసా దినోత్సవంగా నిర్వహిస్తున్నారని, మన దేశం మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం గాంధీ పోరాటాలను కొనియాడుతున్నారన్నారు. తెల్లదొరలను తరిమికొట్టేందుకు అప్పట్లో ఇంకా ఎంతోమంది సమరయోధులు కూడా పోరాడి తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అరిగే ముత్యాలు, రాము, శ్రీను, సుధాకర్, సురేష్, నర్సింహా యాదవ్, మహేష్ యాదవ్, కేఎస్సార్ టీమ్ సభ్యులు, మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ అల్లూరి సీతారామరాజు సర్కిల్ వద్ద సోమవారం బీజేపీ గిరిజన మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాంచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల జరిగిన పాలమూరు ప్రజాగర్జన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో గిరిజనుల వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ పేరుతో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రకటించడంపై హర్షం ప్రకటించి ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గిరిజనులను ఉక్కుపాదంతో అణచివేస్తున్న ఇలాంటి సమయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూ. 900 కోట్లతో కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రకటించడం చాలా సంతోషమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్.ఎం.సీ అధ్యక్షులు ఆకుల సతీష్, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సులోచన, బిజెపి సీనియర్ నాయకులు దొంతి శిల్పారెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ కో-కన్వీనర్ డాక్టర్ ఎమ్.ఆర్.ఎస్ రాజు, పార్లమెంట్ మీడియా సెల్ కో-కన్వీనర్ సుమన్ రావు, ఓబిసి మోర్చా అధ్యక్షులు మదన్ గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ నాయక్, దుండిగల్ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, 32వ డివిజన్ అధ్యక్షులు స్వామి, ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రముఖ్ రామ్ లఖన్ రాయ్, అశోక్ మైలారం, చిన్న నరసింహులు యాదేశ్, బాలాజీ నాయక్, పాండు నాయక్, శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, బిజెపి నాయకులు ఉమేష్ గుప్తా బిజెపి కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**-టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కొలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేహెచ్ఆర్ మాట్లాడుతూ శాంతి, సత్యం, అహింస అనే మార్గాలను ఆయుధాలుగా మలుచుకుని బ్రిటీషు వారి నుండి భారతదేశానికి విముక్తి కల్పించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. గాంధీజీ చూపిన బాటలో యువత పయనించి జీవిత ఆశయాలను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని గాంధీకి నివాళులు అర్పించారు.

## టీచర్ కొట్టడంతో యూకేజీ విద్యార్థి మృతి

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘటన**

**అనుమతి లేకుండా యూకేజీ, ఎల్కేజీ, నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**ఎంఈఓ డిఓ కు అనుమతులు లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో తెలవదా**

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఉపాధ్యాయులు**

**పదవ తరగతి కూడా చదవని టీచర్లతో విద్యా బోధన నేర్పుతున్న ప్రైవేట్ పాఠశాలలు**

**ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలు**





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ వివేక్ నగర్ స్ట్రీట్ నెంబర్ పరిధిలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యూకేజీ చదువుతున్న హేమంత్(5) సంవత్సరాలు హొంవర్క్ చేయలేదని పలకతో తలపై టీచర్ కొట్టడంతో ఆదివారం మధ్యాహ్నం హేమంత్ మృతి చెందాడు, ఈ విషయమై స్కూల్ యజమాన్యాన్ని సంప్రదించగా అబ్బాయికి జ్వరం రావడంతో అబ్బాయి చనిపోయాడని అబ్బాయిని ఏ టీచర్ కొట్టలేదని స్కూల్ యజమాన్యం తెలిపారు. అబ్బాయి చనిపోవడంతో తల్లిదండ్రులు బంధువులు వివేక్ నగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గరికి అబ్బాయి మృతదేహాన్ని తీసుకొని వచ్చి ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి ఎల్కేజీ యూకేజీ అనుమతులు లేకుండా ఎలా పిల్లలకు చదువు చెప్తున్నారని అనుమతులు లేని పాఠశాలలో తల్లిదండ్రుల పిల్లని ఎలా చేర్పిస్తారని ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకే అనుమతులు ఉన్న పాఠశాలలో ఎల్కేజీ యూకేజీ తరగతులు ఎలా నిర్వహిస్తారని ఈ విషయము ఉన్నతాధికారులకు తెలవదా అని స్థానికులు ప్రశ్నించారు.

విద్యార్థి మృతదేహాన్ని స్కూల్ ముందర పెట్టుకొని తల్లిదండ్రులు బంధువులు ఆందోళనకు దిగారు ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం రామంతాపూర్ హబ్సిగూడ డివిజన్లో అనుమతులు లేకుండా ఎన్నో పాఠశాల నిర్వహిస్తున్నారని ఉప్పల్ మండలం ఎంఈఓ కు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోరని పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదని ఎన్నో పాఠశాలలు ఒకే పేరుతో రెండు మూడు పాఠశాలలు నడుపుతున్న ఎంఈఓ చర్యలు తీసుకోవాలని తనకి కావాల్సింది ముట్టడంతో అధికారులు ఆ స్కూల్ వైపు కూడా కన్నెత్తి చూడాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థి చనిపోవడానికి కారణం అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించడం ఉన్నతాధికారులు ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే గల్లీకొక అనుమతి లేని పాఠశాలలు కోకలుగా వెలుస్తున్నాయని తల్లిదండ్రులకు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలో పిల్లలు చేర్పించడం ఎంతవరకు సబబు అని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు తీసుకొని ఇస్తారాజ్యంగా పదవ తరగతి వరకు నడుపుతున్న పాఠశాలలు ఉప్పల్ మండలంలో ఎన్నో ఉన్నాయని కొత్తగా ఫీజుల గురించి ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ, అని పాఠశాలలో అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని వీటిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండడానికి గల కారణం ఏమిటని రాజకీయ నాయకుల వత్తులతో విద్యాశాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారా? ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు దీనికి కారణం ఎవరు? అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యజమాన్యమా లేక స్థానిక విద్యాధికారుల అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఉప్పల్ మండలంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో మరిన్ని దారుణాలు చూడవలసిన పరిస్థితి వస్తుందని ఒక్క పాఠశాలపై అనుమతులు తీసుకొని రెండు మూడు పాఠశాలలు నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్థానికులు కోరుతున్నారు. కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో చనిపోయిన విద్యార్థి పై విచారణ చేపట్టి స్కూల్ పై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తగిన న్యాయం చేయాలని స్థానికులు కోరారు.

పదవ తరగతి కూడా చదవని స్కూల్ టీచర్లతో ఒకటి నుంచి 5వ తరగతి వరకు పిల్లలకు పాఠాలు చెప్పించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఉప్పల్ మండలంలో ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు తీసుకొని పదవ తరగతి వరకు పాఠశాలలు కొనసాగిస్తున్నారని అలాంటి పాఠశాలలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అలాంటి పాఠశాలను తక్షణమే మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. చనిపోయిన హేమంత్ కుటుంబానికి తగిన న్యాయం జరగాలని స్థానికులు కోరారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలను వెంటనే మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# విశ్వవ్యాప్తమైన తెలంగాణ బతుకమ్మ

**- అక్టోబర్ 14 నుంచి బతుకమ్మ సంబురాలు ప్రారంభం - ఉద్యమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత కీలక పాత్ర**

**- తెలంగాణ మహిళలను ఏకం చేసిన నాయకురాలు - బతుకమ్మ ఉత్సవాలకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన సాంస్కృతిక యోధురాలు**

**(వెంపటి విజయ్ కుమార్ - ప్రశ్న న్యూస్)**



బతుకమ్మ పండగ వచ్చేస్తోంది. అక్టోబర్ 14న ప్రారంభమయ్యే తెలంగాణ పువ్వుల పండుగ అక్టోబర్ 23న జరిగే సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ 9 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతాయి. పువ్వులను ఒక చోట పేర్చి, భక్తి శ్రద్ధలతో స్త్రీమూర్తులు అమ్మవారిని కొలవనున్నారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఈ పండుగకు సమైక్యాంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వం తరపున ప్రాముఖ్యత లభించలేదు. కానీ తెలంగాణ ఉద్యమ సమయంలో ఊరూరా, ప్రత్యేక రాష్ట్రం రావాలని ఆకాంక్షిస్తూ మహిళలంతా బతుకమ్మ బతుకమ్మ అంటూ ఆడిపాడారు. రాష్ట్రం రావాలని కోరుకుంటూ ఆ జగన్మాతను కోరుకున్నారు. ఈ క్రమంలోనే ఆనాటి ఉద్యమ నాయకురాలు, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఏర్పడిన జాగృతి సంస్థ సాంస్కృతిక పోరాటం చేసి రాష్ట్రం వచ్చే దాకా కోట్లాది మందిని ఏకం చేసి తెగించి కొట్లాడింది.

### మలిదశ ఉద్యమానికి జీవం పోసిన తెలంగాణ జాగృతి..

ఆనాటి సమైక్య ఆంధ్రప్రదేశ్ పాలకులు హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై బతుకమ్మను నిషేధించి తెలంగాణ ఆడబిడ్డలను అడుగడునా అవమానాలకు గురిచేస్తే హైకోర్టుకు వెళ్లి మరీ తెలంగామ పూల పండుగ బతుకమ్మను సంబురంగా ఆడిన ఘన చరిత్ర తెలంగాణ జాగృతిది. విశ్వవ్యాప్తమైన బతుకమ్మ పండుగను వాడ వాడలా పల్లె పట్నాలకు ఇంటిఇంటికి గడపగడపకూ చేర్చిన ఘనత తెలంగాణ జాగృతి వ్యవస్థాకురాలు కల్వకుంట్ల కవితదే.

కల్వకుంట్ల కవిత మార్చి 13, 1978న జన్మించించారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, శోభ దంపతులకు ఆనాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పుట్టారు.

### విద్యాభ్యాసం..

కవిత తొలుత స్టాన్లీ బాలికల పాఠశాలలో విద్యనభ్యసించారు. వీఎన్ ఆర్ విజ్ఞాన్ జ్యోతి కళాశాల నుంచి సీఎస్ఈ కంప్యూటర్ ఇంజనీరింగ్ లో పట్టభద్రురాలయ్యారు. అనంతరం 2001లో అమెరికన్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీని సాధించారు. అనంతరం సదరన్ మిస్సిస్సిప్పి విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్ ఆఫ్ సైన్సెస్ పూర్తి చేశారు. అనంతరం కొంత కాలం అక్కడే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేశారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష కోసం పని చేయాలనే దఢ సంకల్పంతో 2004లో స్వదేశానికి తిరిగి పయనమయ్యారు.



### వ్యక్తిగత జీవితం..

కల్వకుంట్ల కవిత దేవన్‌పల్లి అనిల్ ను వివాహం చేసుకున్నారు. కవిత భర్త అనిల్ మెకానికల్ ఇంజనీర్ కాగా వారికి ఇద్దరు కుమారులు ఆదిత్య, ఆర్య ఉన్నారు. పెళ్లి తర్వాత కవిత తన భర్తతో కలిసి అమెరికాకు వెళ్లారు. 2014లో భారత్ దేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఏర్పడిన తరుణంలో జాగృతి అధినేత్రిగా కవిత ప్రస్థానం అద్వితీయ ఘట్టం. పోరాడి తెచ్చుకున్న రాష్ట్రానికి ఉద్యమ నాయకుడు కేసీఆర్ తెలంగాణ మొదటి సీఎంగా బాధ్యతలు చేపట్టారంటే తెలంగాణ ప్రజల ఆశీస్సుతో పాటు జాగృతితో తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పిన కవిత పాత్ర సాటిలేనిది.

### జాగృతి ఆవిర్భావం..

ఉద్యమ నాయకురాలు, కవిత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమానికి ఆగస్టు 2006లో కొత్త ఊపిరిని ఊదారు. అధికారికంగా నవంబర్ 2007లో నమోదు చేసినప్పటికీ జాగృతి అంటే మేల్కొలుపు అని యావత్ సమాజాన్ని తట్టారు. తెలంగాణ జాగృతి పేరిట సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకునేందుకు తెలంగాణ మహిళలు, యువతను ఏకతాటిపైకి తీసుకురావాలని కవిత సంకల్పించారు. ప్రజా సమస్యలపై ప్రత్యక్ష అవగాహన, అనుభూతి కోసం తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో పర్యటించారు.

ఈ సంస్థ తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమలను నిర్వహిస్తుంది కవిత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం అనేక ఉద్యమాలు నడపడంలో క్రియాశీలక పాత్ర పోషించారు

### జాగృతి నైపుణ్య కేంద్రాలు..

దగాపడ్డ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించి వారికి దిక్సూచిగా నిలిచేందుకు తెలంగాణ జాగృతి 17 కేంద్రాలను ప్రారంభించారు. ఇవి భారత ప్రభుత్వ పర్యవేక్షణలో కేంద్రాలు పనిచేస్తున్నాయి. తెలంగాణ జాగృతి యువ మహిళకు సంబంధించిన పథకాల కోసం తాము సంసిద్ధమన్నారు. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో తెలంగాణ జాగృతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కేంద్ర నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికవేత్తల శాఖ మంత్రి రాజీవ్ రూడీతో కలిసి ప్రారంభించారు. ప్రస్తుతం తెలంగాణ జాగృతి స్కిల్ సెంటర్ల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా సుమారు 8500 మంది విద్యార్థులకు శిక్షణ కొనసాగిస్తూ ప్లేస్‌మెంట్స్‌లో వారికి సాయం సహకారం అందిస్తున్నాయి. ఇవి ఆమెను కదిలించాయిపేదరికం, విద్యుత్, తాగునీరు, సాగునీరు వంటి ప్రాథమిక అవసరాల కొరత, నిరుద్యోగం సహా దోపిడీ అత్యాచారాలు ఆమె మనస్సును కదిలించాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల హృదయాలతో ముడిపడి ఉన్న ప్రత్యేకమైన పండుగలలో ఒకటి. బతుకమ్మను పెద్ద ఎత్తున జరుపుకోవడం ద్వారా మరియు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను పాల్గొనడం ద్వారా, ఆమె వారి స్వంత సంస్కృతిలో గర్వించదగిన భావాన్ని కలిగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శాంతియుత మరియు అహింసాయుత పోరాటంలో శక్తి గుణకారిగా పనిచేసిన మహిళలు మరియు యువత మరియు సమాజంలోని పెద్ద వర్గాల మద్దతును సమీకరించడంలో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషించింది.

### స్కౌట్స్ అండ్ గైడ్స్..

జాగృతి అధ్యక్షురాలు తెలంగాణ కవిత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా 2015లో తొలిసారిగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2, 2021న రెండోసారి ఎన్నికయ్యారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ మొదటి స్టేట్ చీఫ్ కమిషనర్‌గా కవిత ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కమిషనర్‌గా నియమకమైన కవిత దేశంలోనే అత్యంత పిన్న వయస్కురాలిగా చరిత్ర సృష్టించారు. భారతదేశంలోనే రెండో మహిళా రాష్ట్ర ప్రధాన కమిషనర్ కూడా బాధ్యతలు నిర్వర్తించారు. రాజకీయ అరంగేటం నిజామాబాద్ లోక్ సభకు 2014 -2019 మధ్య పార్లమెంట్ సభ్యురాలిగా ప్రాతినిథ్యం వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం 2009లో ఊపందుకున్నాక 2014 వరకు క్రియాశీలక పాత్రను పోషించారు. 2014లో తెరాస తరఫున 16వ లోక్ సభకు నిజామాబాద్ పార్లమెంట్ నుంచి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. అనంతరం 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి 672 ఓట్ల ఆధిక్యతతో ఎమ్మెల్సీగా గ్రాండ్ విక్టరీ కొట్టారు. ఎమ్మెల్సీగా అక్టోబర్ 29, 2020న ప్రమాణం స్వీకారం చేసి రాష్ట్ర రాజకీయాల్లోకి ఘనంగా అడుగుపెట్టారు. మండలికి ఎన్నికైన తర్వాత తొలిసారిగా 18 మార్చి 2021న సమావేశాలకు హాజరయ్యారు. తొలిసారిగా 27 సెప్టెంబర్ 2021న స్థానిక సంస్థల సమస్యలను మండలి దృష్టికి తీసుకెళ్లారు.

### జీవిత ఘట్టాలు..

నల్గొండ జిల్లాలోని కొన్ని గ్రామాలను 2006లో దత్తత తీసుకున్న కవిత, పేద పిల్లలకు ఉచిత విద్యనందించి స్థానిక ప్రజల్లో చైతన్యం నింపారు. 2009లో పలు తెలుగు చలన చిత్రాల్లో తెలంగాణ భాష , సంస్కృతిని అవహేళనకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డుల ప్రదానోత్సవంలో నిరసన ప్రదర్శించారు. అదుర్స్ చిత్ర నిర్మాణ యూనిట్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తున్నందున సినిమా విడుదలను 2010లో అడ్డుకుని తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిగా నింపారు.

### కవితక్కకు మంత్రి కేటీఆర్ ప్రశంసలు..

సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న బతుకమ్మ చీరలకు సాంస్కృతిక సంస్థ జాగృతి అందించిన స్ఫూర్తే గొప్ప ఆదర్శం. ఈ ఘనత సాధించిన సంస్థను బస్సుకు చోధకురాలిగా అన్నీ తానై ముందుకు నడిపించింది కవిత. బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కవిత, తెలంగాణ జాగృతి సంస్థదేనని మంత్రి కీర్తించారు. తీరొక్క పూలను పూజించే విశిష్ట సంప్రదాయాన్ని స్వరాష్ట్ర సాధనలో సాంస్కృతికాన్నే ఆయుధంగా మలిచి, విడదీయలేని ఉద్యమ రూపంగా మార్చిన ఘనత తెలంగాణ జాగృతి సంస్థదేనని మంత్రి కేటీఆర్ ప్రశంసించారు.

### దేశ విదేశాల్లో బతుకమ్మ

దేశ, విదేశాల్లోని తెలంగాణ ఆడబిడ్డలు సగర్వంగా బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో ఆనాడు జాగృతి చేసిన పోరాటమే కారణమని తెలంగాణ సమాజం గుర్తించింది.

తెలంగాణ పల్లె జీవితాన్ని, ప్రకృతి రమణీయతను ఆవిష్కరించే అద్భుతమైన బతుకమ్మను దశాబ్ద కాలంగా జాగృతి నీడన విశ్వవ్యాప్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను సుమారు 30కి పైగా దేశాల్లో వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

### లేబర్, ట్రేడ్ యూనియన్లు..

కవిత కార్మిక సంఘాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. సుమారు 60 వేల మంది ఉద్యోగులు ఉండే తెలంగాణ కొంగు బంగారం సిరులవేణి సింగరేణికి తెలంగాణ బొగ్గు గని కార్మికుల సంఘం తెబొగకాసం గౌరవాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం – టీఆర్వీకేఎస్ – విద్యుత్ ఉద్యోగుల సంఘం, తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ లాంటి యూనియన్లకు మార్గదర్శకం చేస్తున్నారు.

### పార్లమెంటరీ కమిటీ బాధ్యతలు..

పార్లమెంటులో కవిత ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ సహా కన్సల్టేటివ్ కమిటీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖలో కూడా సభ్యురాలిగా పనిచేశారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ మరోవైపు కవిత కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్స్ (సీడబ్ల్యూపీ) ఇండియన్ రీజియన్ స్టీరింగ్ కమిటీకి నామినేట్ అయ్యారు. కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్లు పార్లమెంటుల్లో మహిళా ప్రతినిధులను పెంచేందుకు కృషి చేశారు.

### పార్లమెంటరీ ప్రతినిధి టీమ్

ఎంపీగా కవిత అనేక దేశాల్లో పర్యటించారు. అధికారికంగా కంబోడియా సహా లావోస్ అలాగే బెల్జియంలోని బ్రస్సెల్స్‌కు చెందిన యూరోపియన్ పార్లమెంట్‌కు లోక్‌సభ స్పీకర్ ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా భాగమయ్యారు.

### కవితక్క పార్లమెంటరీ విశేషాలు..

మే, 2014 16వ లోక్‌సభకు నిజామాబాద్ నుంచి ఎన్నిక ఆగస్టు 14, 2014 నుంచి అంచనాల కమిటీ సభ్యురాలు సెప్టెంబర్ 1, 2014 నుంచి వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ సభ్యురాలు గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, తాగునీరు సహా పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ సలహా కమిటీ మెంబర్ జూలై 3 2015లో అంచనాల కమిటీలోని సబ్ కమిటీ–3కి కో–కన్వీనర్, కవితక్కలోని లావణ్య గుణం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవ తీసుకుని ఓ తల్లి ప్రసవ వేదన తీర్చింది. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఓ బుజ్జి ప్రాణం ఈ లోకంలోకి వచ్చింది. కొస్గికి చెందిన జ్యోతి బాయి 9 నెలల గర్భవతిగా ఆపరేషన్ కు ఆర్థిక ఇబ్బందులు భారంగా మారింది. జ్యోతి బాయి గురించి ఎమ్మెల్సీ కవితకు తెలియడంతో ఆపరేషన్ ఖర్చును భర్తిస్తానని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. కవిత చొరవతో జ్యోతిబాయికి క్లిష్టమైన ఆపరేషన్ పూర్తై పండంటి బిడ్డకు జ్యోతిబాయి జన్మనిచ్చింది. కవిత స్ఫూర్తితో ఆపదలో సాయం కోరిన వారికి వీలైనంత సాయం చేస్తామని తెలుపుతూ కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కార్మిక నాయకురాలు..

సింగరేణిలో కొవిడ్ కట్టడికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పెషల్ ప్లాన్ రూపొందించి సింగరేణి యాజమాన్యంతో పాటు ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేస్తూ, తెబొకాకసం ఆధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారు. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నుంచీ వైద్య సేవలు, క్వారంటైన్ సెంటర్ల ఏర్పాటు, ఐసోలేషన్ వార్డులు , వ్యాక్సినేషన్ ప్రక్రియ వరకు మహమ్మారి నియంత్రణకు కృషి చేశారు.

### అమెరికాలోని తెలుగు సంఘాలు..

నార్త్ అమెరికాలో తెలంగాణ జాగృతి శాఖ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆనాటి ఎంపీ కవితను ప్రవాస తెలుగు సంఘాలు డెట్రాయిట్ తెలంగాణ కమ్యూనిటీ, తానా, నాటా, నాట్స్ , ఆటా, తెలంగాణ ఎన్నారై అసోసియేషన్, తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం డెలిగేట్స్ కవితను ఘనంగా సన్మానించారు.

### ఏఆర్ రెహ్మాన్ బతుకమ్మ పాట

ఆస్కార్ విజేత ఏఆర్ రెహ్మాన్, ప్రముఖ దర్శకుడు గౌతమ్ మీనన్ సారథ్యంలో ఈసారి బతుకమ్మ పాటను తీర్చిదిద్దారు.

### ప్రపంచంలోనే ఎత్తైన భవనంపై బతుకమ్మ..

దుబాయి వేదికగా బూర్జ్ ఖలీఫా నెత్తిన బంగారు బతుకమ్మ విరిసింది. తెలంగాణ పువ్వుల సంబురాలు విశ్వవ్యాప్తమయ్యాయి. తెలంగాణకే తలమానికమైన బతుకమ్మ వేడుకల ఖ్యాతి ఎల్లలు దాటి విదేశాలకు చేరింది. విశ్వవేదికపై తెలంగాణ సాంస్కృతిక చిహ్నం బతుకమ్మ కొలువైంది. బూర్జ్ ఖలీఫా భవనంపై తెలంగాణ బతుకమ్మను ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సగర్వంగా ప్రదర్శించారు. తద్వారా ప్రపంచంలోనే ఎత్తైన భవనంపై తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత జాగృతి సొంతం చేసుకుంది.

### యూఏఈ ప్రభుత్వం, బూర్జ్ ఖలీపా సహకారం..

బూర్జ్ ఖలీఫా స్క్రీన్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని జాగృతి ప్రదర్శించింది. దుబాయిలో బతుకమ్మను ప్రదర్శించడం దేశానికే గర్వకారణంగా నిలిచింది. బూర్జ్ ఖలీఫాపై బతుకమ్మ ప్రదర్శన చారిత్రాత్మకంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చిందని కవిత స్పష్టం చేశారు. బతుకమ్మ సంబురాలకు యూఏఈ ప్రభుత్వం, బూర్జ్ ఖలీపా నిర్వాహకులు సైతం సహకరించారు. బతుకమ్మ పండుగ ద్వారా ఉద్యమంలో ప్రజలను భాగస్వామ్యులను చేశారు. అటు బతుకమ్మతో ఇటు జాగృతితో ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి మద్దతుగా నిర్వహించిన నిరసనలు, ప్రదర్శనల్లో కవిత క్రియాశీలక నాయకత్వం వహించారు. తెలంగాణ ఉద్యమ పోరాటాలు ఆమెను ప్రజల మనసులో చెరగని ముద్ర వేశాయి.

### మహిళా బిల్లు.. కవిత లేఖతో రాజకీయ పార్టీల్లో కదలిక..

మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన కృషికి దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు మద్దతిచ్చాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేసుకొని బిల్లును ఆమోదింపజేయాలని 47 రాజకీయ పార్టీలకు కవిత రాసిన లేఖకు భారీ స్పందన వచ్చింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల ఆవశ్యతపై దేశవ్యాప్తంగా చర్చను లేవనెత్తారు. లేఖ రాసిన కొద్ది గంటల్లోనే అనేక పార్టీల నాయకులు స్పందించి కవిత విజ్ఞప్తిని అంగీకరించడమే కాకుండా ఆమె కృషిని అభినందించారు. కేంద్రం హడావిడిగా మహిళ రిజర్వేషన్ బిల్లు 2023ని రూపొందించడం , ఆమోదించడంపై తీవ్ర రాజకీయ ఒత్తిడులను కవిత రేపారు. ఫలితంగా దశాబ్దాల కాలంగా కలగా మిగిలిపోయిన మహిళ బిల్లుకు పార్లమెంట్ సహా రాష్ట్రపతి ఆమోదం లభించింది.



## బ్రాహ్మణి టీడీపీ

# పగ్గాలు చేతబట్టేనా.?

అటువంటి నాయకుడే ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. కేసుల్లో ఇరుక్కొని జైల్లో గడుపుతున్నారు.ఆయన కుమారుడు లోకేష్ చుట్టూ కేసులు అల్లుకుంటున్నాయి. ఇటువంటి సమయంలో తెలుగుదేశం పార్టీకి ఆశాదీపంలా కనిపిస్తున్నారు నారా బ్రాహ్మణి. నందమూరి బిడ్డగా. నారా వారి కోడలిగా ఆమె అయితే సరిపోతారని తెలుగుదేశం పార్టీ వర్గాలు ఒక నిర్ణయానికి వచ్చాయి. ఆమె నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయి. తప్పనిసరిగా బ్రాహ్మణికి టిడిపి పగ్గాలు అప్పగించాలని కోరుతున్నాయి.స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసు అనంతరం తెలుగుదేశం పార్టీ డీలా పడిపోయింది. మరోవైపు ఎన్నికలు సమీపిస్తున్నాయి. పట్టుమని ఆరు నెలల వ్యవధి కూడా లేదు. చంద్రబాబు ఎప్పుడు బయటకు వస్తారో కూడా తెలియడం లేదు. దీనికి తోడు మరి కొన్ని కేసులు తోడవుతున్నాయి. ఇటువంటి తరుణంలో టిడిపికి ప్రత్యామ్నాయ నాయకత్వం అవసరమని సీనియర్లు భావిస్తున్నారు. నారా భువనేశ్వరి, బాలకృష్ణ కంటే బ్రాహ్మణి అయితేనే రాణించగలరని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. మంచి వాగ్ధాటి, జనాకర్షణ గల నాయకురాలిగా బ్రాహ్మణి రాణిస్తారని పార్టీ శ్రేణులు నమ్మకం పెట్టుకున్నాయి. చంద్రబాబు అరెస్టు తరువాత బ్రాహ్మణి తెరపైకి వచ్చారు. అత్త భువనేశ్వరితో కలిసి రాజమండ్రిలోనే గడుపుతున్నారు. ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అటు మీడియా సమావేశాల్లో సైతం చెక్కుచెదరని ధైర్యం ప్రదర్శిస్తున్నారు. సమయస్ఫూర్తిగా ప్రసంగాలు చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో నందమూరి-నారా కుటుంబాల పాత్ర ఏంటో అందరికీ తెలిసిందే. ఈ కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులు రాజకీయాల్లో తమదైన ముద్రవేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి దివంగత ఎన్టీఆర్ ఉమ్మడి ఏపీ ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్నారు. నందమూరి తారక రామారావు తర్వాత నారా చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టి, రెండు సార్లు ఉమ్మడి ఏపీ, ఒకసారి ఏపీ ముఖ్యమంత్రిగా పని చేశారు. అలాగే రెండుసార్లు ఉమ్మడి ఏపీ ప్రతిపక్ష నాయకుడుగా చేశారు. ప్రస్తుతం నవ్యాంధ్ర ప్రతిపక్ష నాయకుడుగా కొనసాగుతున్నారు.అయితే ఈ నందమూరి-నారా కుటుంబాల నుంచి పలువురు రాజకీయాల్లోకి వచ్చారు. హరికృష్ణ, నారా రామ్మూర్తి నాయుడు, బాలకృష్ణ, దగ్గుబాటి పురంధేశ్వరి, నందమూరి సుహాసిని, నారా లోకేష్ పలువురు రాజకీయాల్లోకి వచ్చారు. ఇక ఇప్పుడు నందమూరి ఆడపడుచు, నారా వారి ఇంటి కోడలు అయిన నారా బ్రాహ్మణి సైతం చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత బాలయ్య కుమార్తె, చంద్రబాబు కోడలు అయిన బ్రాహ్మణి తెలుగుదేశం పార్టీని ముందుండి బాధ్యతలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు బ్రాహ్మణికి పొలిటికల్ ట్రైనింగ్ క్లాసులు ఇప్పిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలోని కొందరు సీనియర్లు పార్టీ వ్యవహారాలతో పాటు సమకాలీన రాజకీయాలపై శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం.బ్రాహ్మణి సైతం మానసికంగా సిద్ధమయ్యారని.కుటుంబ సభ్యుల సైతం ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. అటు నందమూరి ఆడపడుచు గా, ఇటు నారావారి కోడలుగా ఆమెకు ఆదరణ దక్కుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.జనాలతో ఎలా మమేకం కావాలి? ఎటువంటి విషయాలపై మాట్లాడాలి? సమయస్ఫూర్తిగా ఎలా వ్యవహరించాలి? వంటి వాటిని బ్రాహ్మణి అకలింపు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. తాజాగా చంద్రబాబు, లోకేషు లపై నమోదు చేసిన కేసులపై సైతం ఆమె స్టడీ చేస్తున్నట్లు సమాచారం. ప్రజల మధ్యకు వెళ్లేటప్పుడు వాటిపై సమగ్రంగా వివరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.బ్రాహ్మణితో జూనియర్ ఎన్టీఆర్ కు చెక్ చెప్పవచ్చని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మొన్నటి వరకు జూనియర్ ఎన్టీఆర్ అంటే పార్టీ శ్రేణులు అభిమానించేవి. తమ వాడిగానే భావించేవి. కానీ చంద్రబాబు అరెస్ట్ తర్వాత తారక్ స్పందించకపోవడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో సైతం మార్పు వచ్చింది. తారక్ పై ఓకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో నందమూరి బిడ్డ అయిన బ్రాహ్మణి తెరపైకి వస్తే.పార్టీలో తారక్ అనే మాట కనుమరుగవుతుందని నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ చంద్రబాబు, లోకేష్ లు కేసుల నుంచి బయటపడినా.. బ్రాహ్మణి సేవలను వినియోగించుకుంటే ఎన్నికల్లో వర్కౌట్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరి తెలుగుదేశం పార్టీ ఏ ఆలోచనతో ఉందో చూడాలి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఊహించని రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్ కావడం, కనీసం బెయిల్ కూడా దొరకని పరిస్థితుల్లో చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండడం, మరోవైపు నారా లోకేష్ ని కూడా త్వరలోనే అరెస్టు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతూ ఉండడం ఏపీలోని టిడిపి శ్రేణులను కలవరానికి గురి చేస్తున్నాయి.ఇక ఈ సమయంలో తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించేది ఎవరు అన్న చర్చ ఆసక్తికరంగా మారింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల కాలంలో, చంద్రబాబు అరెస్ట్ తర్వాత రాజకీయాలలో నోరు విప్పిన నారా బ్రాహ్మణి రాజకీయాలలో యాక్టివ్ అవుతారా? అవసరమైతే టీడీపీని ముందుకు నడిపించడంలో కీలక భూమిక పోషిస్తారా ? అన్న చర్చ ఇప్పుడు ఏపీలో జరుగుతుంది.చంద్రబాబు అరెస్ట్ కు వ్యతిరేకంగా ఎంతోమంది సంఘీభావం తెలుపుతూ రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నేతలు, ఐటీ ఉద్యోగులు నారా బ్రాహ్మణిని కలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో నారా బ్రాహ్మణి పార్టీ శ్రేణులను ముందుకు నడిపించడానికి తనవంతుగా పని చేస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.నారా భువనేశ్వరి చంద్రబాబు అరెస్టు తర్వాత మాట్లాడుతున్నప్పటికీ, చంద్రబాబు బెయిల్ పై బయటకు రాకపోవడంతో తీవ్ర మనస్థాపంతో ఉన్న నారా భువనేశ్వరికి ధైర్యం చెబుతూనే నారా బ్రాహ్మణి పార్టీ విషయాలలో కూడా చురుకుగా వ్యవహరిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో అందరి ఫోకస్ నారా బ్రాహ్మణి పైనే ఉంది.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైల్లో ఉండడం, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీలో ఉండడంతో ప్రస్తుతం పార్టీలో నారా బ్రాహ్మణి కీలకంగా మారారని చెప్పొచ్చు. ఇటీవల వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేసిన నారా బ్రాహ్మణి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో చర్చలు జరుపుతున్నారు.తాజాగా జనసేన నాయకులు కూడా నారా బ్రాహ్మణిని కలిసి ఆమెతో చర్చించారు. ఇక ఐటి ఉద్యోగులు కూడా నారా బ్రాహ్మణిని కలిసి సంఘీభావం ప్రకటించారు. ఇక తాజాగా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో నారా లోకేశ్‌ను ఏ14గా చేరుస్తూ ఏసీబీ కోర్టులో సిఐడి అధికారులు మెమో దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## ఇక నందమూరి

# వారి అమ్మాయేనా.?

ఢిల్లీ వెనుక ఆంతర్యం ఏమిటి? లోకేష్ ను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమైంది అన్నవిషయంలో నిజమెంత?నందమూరి నారా వంశాలకు సంబంధించిన ఆ మహిళ పార్టీని ఎలా నడిపించబోతుంది ఒకసారి చూద్దాం. తెలుగుదేశం పార్టీకి ఊహించిన విధంగా పరిమాణాలు ఎదురయ్యాయి ఒకసారిగా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఆపై రిమాండ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఆ పార్టీ ప్రభావం అంత ఆయన కొడుకు నారా లోకేష్ పై పడింది. పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ ఒక్కసారిగా పార్టీ భవిష్యత్తుపై దృష్టి పెట్టారు.చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో జాతీయస్థాయిలో మద్దతు కూడగట్టేందుకు నారా లోకేష్ ఢిల్లీ బాట పట్టారు. అంతలోనే నారా లోకేష్ అరెస్టుకు రంగం సిద్ధమైందంటూ ఊహాగానాలు వెలువెత్తుతున్నాయి. నిజానికి నారా లోకేష్ ను అరెస్ట్ చేస్తారా లేదా తెలియదు గాని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీని ఎవరు నడిపిస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇటువంటి తరుణంలో నందమూరి వారి అమ్మాయి నారావారి కోడలు అయిన నారా బ్రాహ్మణి ప్రస్తుతం కి రోల్ గా మారారు. తన మామ చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ మొట్టమొదటిసారిగా మీడియాతో మాట్లాడారు. తనదైన శైలిలో అందరినీ ఆకట్టుకునే విధంగా అధికార పార్టీని ఎండగడుతూ ఆమె ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైతే నారా బ్రాహ్మణి పార్టీని నడిపిస్తారు అన్నప్రచారాలు కూడా తెలుగు రాష్ట్రాల్లో జోరుగా జరుగుతున్నాయి.మరికొన్ని నెలల్లో ఎలక్షన్స్ సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు పరిస్థితి నారా లోకేష్ పరిస్థితి ఎలా ఉన్న పార్టీని ముందుకు తీసుకెళ్లే విధంగా నారా బ్రాహ్మణి కంకణం కట్టుకున్నారని ప్రస్తుత పరిస్థితులు చూస్తే అదే విధంగా కనిపిస్తున్నాయి. నందమూరి తారక రామారావు కొడుకు అయినా బాలకృష్ణ మరోపక్క ఆయన కుమార్తె నారా బ్రాహ్మణి ఇరువురు కూడా పార్టీ నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం బాలకృష్ణ తనదైన శైలిలో అధికార పార్టీపై మీసాలు తిప్పుతూ ఛాలెంజ్లు విసురుతూ. ఎక్కడా తగ్గేది లేదంటూ మీడియా ముఖంగా అధికార పార్టీకి హెచ్చరికలు జారీ చేశారు. తండ్రి ఆ విధంగా గా ఇక్కడ కూతురు మరియు నారావారి కోడలు అయి నారా బ్రాహ్మణి పార్టీలో విషయాలన్నీ లోతైన అన్వేషణతో అన్వేషిస్తున్నట్టు తెలుస్తుంది. తెరమీదకు యనమల రామకృష్ణుడు కనిపిస్తున్నప్పటికీ తెర వెనక నారా బ్రాహ్మణి మొత్తం చక్రం తిప్పుతున్నట్టు ఊహాగానాలు వెలువెత్తుతున్నాయి.

నిజానికి చంద్రబాబునాయుడు తర్వాత అంత సీనియర్ నేత రాష్ట్రంలో యనమల రామకృష్ణుడు అనే చెప్పుకోవచ్చు చంద్రబాబు అరెస్టు తర్వాత రామకృష్ణుడు రాజమండ్రిలో ఉంటూ పార్టీకి సంబంధించిన పలు విషయాలు కూడా దగ్గరుండి చూసుకుంటున్నారు. యనమల సహాయ సహకారాలతో బ్రాహ్మణి పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నారు అని కూడా మనం చెప్పుకోవచ్చు. ఏదేమైనా ప్రస్తుతం చంద్రబాబు నాయుడుకు మరో రెండు రోజులు రిమాండ్ విధించడం ఇంకా నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్కు రాకపోవడం ఇటువంటి పరిణామాల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్ళే బాధ్యత బ్రాహ్మణి తీసుకుంటారో లేదో మరి వేచి చూడాల్సిందే .

## సైకో పాలనలో ప్రజాస్వామ్యానికి సంకెళ్లు

**- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు**

**- సంకెళ్లు వేసుకుని నిరసన**

**గుంటూరు** మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాస్వామ్య దుస్థితిని వివరిస్తూ సైకో పాలనలో ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తున్నారని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ జాతిపితకు నివాళులర్పించిన అనంతరం చేతులకు సంకెళ్లు వేసుకొని నారా చంద్రబాబు నాయుడు గారిపైన రాజకీయ కక్ష సాధింపు కేసులను ఖండిస్తూ "ప్రజాస్వామ్యమా నువ్వెక్కడ - రాజ్యాంగమా నీ విలువెక్కడ " పేరుతో ప్లకార్డులు ప్రదర్శింస్తుండగా నిరసన తెలియకూడదు అంటూ పోలీసులు అక్కడ నుండి పంపించే ప్రయత్నం చేసారు. రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ తాను సమూహంగా రాలేదని కేవలం నివాళులర్పించి తన భావప్రకటనా స్వేచ్ఛను మౌనంగా వ్యక్త పరిచేందుకు వచ్చానని అయినా చేయకూడదని హుకుం జారీచేసి తోసివేయటం బాధాకరమని పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని హరించే హక్కు ఎవరిచ్చారని ఒకసారి పోలీసులు కూడా తాము చేస్తున్నది సబబేనా కాదో మనసాక్షిని అడగాలని ఆవేదన వ్యక్తం చేసారు.జాతిపిత అహింస అనే పరమాయుదం ద్వారా సమకూర్చిన దేశ స్వాతంత్ర్యాన్ని పాలకులు స్వార్ధపూరిత కక్షపూరిత రాజకీయాలతో అపహాస్యం చేస్తుంటే యువత చూస్తా ఊరుకోదని జాతిపిత మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో అహింసామార్గంలో పోరాడుతూ పౌరసమాజాన్ని మేలుకొల్పుతామని అన్నారు. సైకోపాలనలో సంకెళ్లు వేసింది ప్రతిపక్ష నేతకు కాదని యావత్ ప్రజాసామ్యని సంకెళ్లు వేశారంటూ సంకెళ్లు వేసుకొని. గుంటూరు నగరంలోని ప్రధానకూడళ్లలో సంకెళ్లు ప్లకార్డులు ప్రదర్శించారు.

## నారా బ్రాహ్మణి, భువనేశ్వరి భర్తలను మించిన భార్యలు

**- పవన్ కల్యాన్ పిచ్చోడు, అమాయకుడు**

**- సంచలన వాఖ్యలు చేసిన పోసాని**

**విజయవాడ** ప్రముఖ సినీ నటుడు, ఏపీ ఫిల్మ్ దవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి మరో సారి సంచలన వాఖ్యలు చేశారు. ఏపీలో భర్తలని మించిన భార్యలు ఉన్నారంటూ నారా భువనేశ్వరి, బ్రహ్మణి టార్గెట్ గా పరోక్షంగా విమర్శలు చేశారు. తప్పు చేస్తే నిలదీయాల్సింది పోయి.. సమర్థిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. భర్త, కొడుకు నాశనం కావటానికి ప్రధాన కారణం భువనేశ్వరేనంటూ తీవ్ర వాఖ్యలు చేశారు పోసాని. అత్తాకోడళ్లు ఇద్దరూ మా ఆయన మంచివాళ్ళని అనుకుంటున్నారని సెటైర్లు వేశారు. చంద్రబాబును జైలుకు పంపింది జగన్ ఎలా అవుతారని ప్రశ్నించారు పోసాని.

అలా పంపించాలనుకుంటే నాలుగేళ్ల ముందే పంపించే వారు కదా అని అన్నారు. ఒక్కప్పుడు చంద్రబాబు, లోకేష్ ను తిట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఆయనను ముఖ్యమంత్రిని చేస్తా అంటున్నాడంటూ ఫైర్ అయ్యారు. పవన్ కల్యాన్ పిచ్చోడు, అమాయకుడంటూ తీవ్ర వాఖ్యలు చేశారు పోసాని కృష్ణమురళి. కాపు ఓట్ల కోసమే టీడీపీ నేతలు పవన్ కల్యాణ్ తో మంచి సంబంధాలు మెయింటేన్ చేస్తున్నారంటూ పోసాని ధ్వజమెత్తారు.

## మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**మచిలీపట్నం** కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కృష్ణాజిల్లా నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలు అలాగే పట్టణ నాయకులు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ యొక్క సేవలు గురించి అలాగే గాంధీజీ స్వతంత్ర ఉద్యమంలో ఏ విధమైన పాత్ర వహించారు కాంగ్రెస్ బ్రిటిష్ వాళ్ళు నుండీ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం తీసుకువచ్చారని స్వాతంత్రం రాకముందు 1947 ఆగస్టు 15 క్రితం భారతీయులు ఏ విధమైనటువంటి బానిస జీవితాన్ని బ్రిటిష్ అధికారులు నాయకులు కాళ్ళ కింద ఏ విధంగా నలిగిపోతూ జీవితాలను అవలంబించి బ్రతికారు అని కాంగ్రెస్ నాయకులు వివరించారు. భారతీయులు ధన మాన ప్రాణాలు కూడా బ్రిటిష్ పాలకుల యొక్క కాళ్ళ కింద నలిగిపోతూ చాలా దుర్భరమైన జీవితాన్ని గడిపారని అహింస ఆయదంతో బ్రిటిష్ వాళ్ళు పారద్రోలి భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చినటువంటి ఘనత మన యొక్క గాంధీజీ దేని ఈ యొక్క సందర్భముగా కాంగ్రెస్ నాయకులు గాంధీజీని కొనియాడారు. అలాగే నేడు మతోన్మాది మతానికి బానిస అయినటువంటి బిజెపి అధిష్టాన నాయకుడు ప్ర ఉపాధ్యాయినటువంటి మోడీ ఈ ఒక్క మత ధోరణిలోని పరిపాలన చేస్తున్నాడు అని ఈలాంటి నాయకుని నుండి భారతదేశానికి ప్రజాస్వామ్య దేశానికి స్వతంత్రం రావాలని కోరారు. రాష్ట్రంలో వైసీపీ పాలన మాయపాలన చేస్తుందని పదివేలు ఇచ్చీ లక్ష రూపాయలు ప్రజల వద్ద నుండి గుంజేస్తుందని ఇలాంటి ఆర్థికపరమైనటువంటి మోసం నిర్మూలించి ప్రజాస్వామ్య పద్ధతులు మతపరమైన ప్రజాస్వామ్యం భారతదేశానికి స్వాతంత్ర్యం కావలసిన ఉన్నది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే నిజమైన ప్రజాసంబద్ధతలో పరిపాలన జరుగుతుందని అప్పుడే నేడు పెరిగిన నిత్యవసర ధరలు తగ్గుముఖములో పడతాయని ఇటు ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హోదా ఇచ్చి మరింత మహోన్నత వృద్ధిలో చేరుకుంటుందని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిసిసి మీడియా చైర్మన్ ఊట్కూరు శాంతి రాజు డిసిసి సేవాదళ అధ్యక్షుడు చిలుగోటి ప్రసాదు జిల్లా నాయకులు మహమ్మద్ సిద్ధిక్ మరియు కాంగ్రెస్ నాయకులను కోన పాండురంగ విట్టల్ సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు ఇతర కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఈ యొక్క సమావేశంలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

**- సెక్యులరిజాన్ని కాపాడుకుందాం**

**- మత విద్వేషాలను వ్యతిరేకిద్దాం**

**- గాంధీ జయంతి సందర్భంగా సిపిఐ ఆందోళన**

**- మోడీను జగన్ ను ఇంటికి పంపిద్దాం**

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ**




**రాజమహేంద్రవరం** : జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న భారతదేశాన్ని నేడు పరిపాలిస్తున్న హిందూ మతోన్మాద పాలకులు బడా కార్పొరేట్ వ్యక్తులకు సామ్రాజ్యవాదులకు అమ్మి వేస్తున్నారని కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలతో దేశం అట్టడుగు పోతుందని అందుకే భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలు సిపిఐతో నడవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు సోమవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా స్థానిక జాంపేట గాంధీ విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి అనంతరం నిరసన ఆందోళన చేపట్టారుఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయని ప్రజా ఉద్యమాలు ప్రజాసంఘాలపై దాడులు నిర్బంధాలు పెరిగిపోతున్నాయని మానవ హక్కులు హరించబడుతున్నాయని ఆమె అన్నారు నేడు ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడింది అన్నారు యువతరంలో ఉన్మాదాన్ని ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా ప్రజల ఆలోచనను మూఢనమ్మకాల వైపు మళ్లిస్తుందని అన్నారు మణిపూర్ ఘటనలు , రేజర్ల ఆందోళన పై నోరు మెదపని నరేంద్ర మోడీ సనాతన ధర్మంపై ఉదయ నిది స్టాలిన్ చేసిన వాక్యాలపై మాత్రం ఆగమేఘాల మీద విరుచుకుపడ్డారని అన్నారు వచ్చే ఎన్నికల్లో బిజెపి సనాతన ధర్మం పేరుతో లబ్ధి పొందేందుకు మతాల మధ్య చిచ్చు పెడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి తరుణంలో గాంధీజీ నడిచిన మార్గం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు

## మృతి చెందిన కానిస్టేబుల్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎస్పీ



**నూజివీడు** నూజివీడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో దాడిలో మృతి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర భౌతిక కాయాన్ని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సందర్శించి నివాళు లు అర్పించారు. తరువాత ఎస్పీ మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకుని రిమాండ్ చేశామన్నారు. మృతుడి భార్యను కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పోలీస్ సిబ్బంది మొత్తం మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ నరేంద్రకు ప్రభుత్వం 30 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించింది. డిపార్ట్మెంట్ తరఫునుండి రావలసిన సంక్షేమ పథకాలన్నీ వెంటనే అందిస్తామని మృతుని భార్యకు డిపార్ట్ మెంట్లో ద్యోగం కల్పిస్తామని ఎస్పీ ప్రకటించారు. అదేవిధంగా నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కానిస్టేబుల్ నరేంద్ర మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్థానిక టిడిపి ఇన్చార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు ప్రభుత్వాసుపత్రికి వచ్చి కానిస్టేబుల్ మృతదేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మృతి చెందిన పోలీసు కుటుంబికుల అందోళన

**ఏలూరు** నూజివీడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో నిన్న నిమజ్జనంలో దాడికి గురై చనిపోయిన కానిస్టేబుల్ నరేంద్ర మృతి పై విచారణ జరపాలని మృతుని బంధువుల నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు.11 గంటలకు ముగిసి పోవలసిన నిమజ్జన కార్యక్రమం మూడు గంటల వరకు ఎందుకు జరిగినిచ్చారు ఇది కచ్చితంగా ప్లాన్ ప్రకారమే జరిగింది అంటూ మృతుడి బంధువుల ఆందోళన చేస్తూ దీనిలో కుట్ర కోణం ఉంది వెలికి తీయాలి అంటూ నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు మరియు పోలీశెట్టిపాడు గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. మృతి చెందిన కానిస్టేబుల్ గంధం నరేంద్ర కుటుంబానికి న్యాయం చేయాలని,దాడి చేసిన ఉల్లాస రామకృష్ణను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్ర డిజిపి వచ్చి మాకు న్యాయం చేసే వరకు విరమించేది లేదంటూ భీష్మించు కూర్చున్నారు.

## లాయర్లు, పౌరహక్కుల నేతల ఇండ్లలో ఎన్ఐఏ అధికారుల సోదాలు

**హైదరాబాద్/అమరావతి** : ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్ఐఏ దాడులు నిర్వహిస్తున్నది. హైదరాబాద్‌తోపాటు ఏపీలోని 60 చోట్ల పలువురు లాయర్లు, పౌరహక్కుల నేతల ఇండ్లలో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్ పేటలో ఉన్న జిల్లా పౌరహక్కుల సంఘం నేత ఎల్లంకి వెంకటేశ్వర్లు ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆయన పౌరహక్కుల సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఇక పౌరహక్కుల ఉద్యమంలో కీలకంగా పనిచేస్తున్న అన్నపూర్ణ, అనూశ నివాసాల్లోనూ ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు. తిరుపతిలో ఉంటున్న న్యాయవాది క్రాంతి చైతన్య, నెల్లూరులో అరుణ, గుంటూరులో డాక్టర్ రాజారావుతోపాటు ప్రకాశం జిల్లాలోని చీమకుర్తికి చెందిన కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంతమాగూలూరులో ఓరు శ్రీనివాస రావు, రాజమంత్రిలోని బొమ్మెరలో పౌర హక్కుల నేత నాజర్, హార్లిక్స్ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం జిల్లాలో కేవన్సీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిస్కా కృష్ణయ్య ఇండ్లలో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు.ఇక హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందని ప్రముఖ న్యాయవాది, పౌరహక్కుల సంఘం నేత సురేశ్ ఇంటిపై ఎన్ఐఏ దాడి చేసింది. సురేశ్‌తోపాటు ఆయన బంధుమిత్రుల ఇండ్లలోనే సోదాలు నిర్వహిస్తున్నారు. వీరికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని, రిక్రూట్‌మెంట్‌కు సహాయసహకారాలు అందిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## బీసీ సామాజిక వర్గంలో

# రాజకీయ చైతన్య నింపాలి

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు**

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా బీసీ చైతన్య సదస్సులు నిర్వహించి బీసీ సామాజిక వర్గంలో రాజకీయ చైతన్య నింపాలని ఆర్ కృష్ణయ్య పిలుపు నిచ్చారు. విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమానికి హాజరై కేక్ తినిపించి ఆశీర్వదించారు. అనంతరం బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించకుండాబీసీల ఓట్లతో అధికారంలోకి రావాలని చూస్తున్నాయని, సీట్ల కేటాయింపులో అన్యాయం జరిగితే అన్ని రాజకీయ పార్టీల ప్రధాన కార్యాలయాలను ముట్టడిస్తామనిహెచ్చరించారు. ప్రజాక ర్శక పథకాలు ప్రకటించడంలో అని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయని, బీసీలకు కావలసింది పథకాలు కాదని రాజ్యాధికారంలో వాటా కావాలనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్. విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, మద్దూర్ వెంకటేశ్ యాదవ్,నిరంజన్ యాదవ్, కృష్ణ మధు, సందీప్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో మహాత్ముడికి నివాళులు

**హైదరాబాద్** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం నాడు తెలంగాణ శాసన సభ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి విప్ ఎమ్. ఎస్ ప్రభాకర్ రావు , ఎమ్మెల్సీ బోగరపు దయానంద్ , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా" నరసింహా చార్యులు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు మాహాత్మా గాంధీ గారని తెలిపారు. సత్యం , అహింస మార్గంలో దేశాన్ని నడిపించి స్వాతంత్ర్యన్ని సాధించిన గొప్ప నేత అని అన్నారు. మహాత్ముడు చూపిన దారిలో నడుస్తూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా తెలిపారు. మహాత్మా గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ నేటి యువత తమ లక్ష్యాన్ని సాధించుకోవాలని ఆయన చెప్పారు.

## పదహారో రోజుకు చేరిన టీడీపీ దీక్షలు

**మదనపల్లె** ఈ అరాచక వైసిపి ప్రభుత్వం నిజాయితీకి మారుపేరైన నారా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడం బాధాకరమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు. నేడు మదనపల్లె టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలేదీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొమ్మలపాటి యశ్వశ్వీరాజ్, దొమ్మలపాటి చాణక్యతేజ, భవానీ ప్రసాద్, శ్రీనివాసులు, మేకల రెడ్డిశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగానే చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయించారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో సిఐడి అధికారులు జగన్మోహన్ రెడ్డికి అమ్ముడు పోయారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588